ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. No. H/SD-6: ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-40	6-00	6-60
మూడు నెలలకు	16-20	18-00	19-80
అర్ధ సంవత్సరానికి	32-40	36-00	39-60
సంవత్సరానికి	64-80	72-00	79-20

వివరాలకు:- సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" 36, సరోజినీదేవిరోడ్, సికింద్రరాబాద్-3 (ఆం.ప్ర.)

వాణ్యతకు వార్తానికి మన్నికకు గుర్తుంచుకోండి
గణేష్
రోలింగ్ షట్టర్స్
తయారు చేయువారు
గణేష్ రోలింగ్ షట్టర్స్
అండ్ ఫాబ్రికేటింగ్ వర్క్స్
1-8-1024 అబిడ్స్ సికింద్రాబాద్-2 ఫోన్: 77757

సంపుటి : 14 సంచిక 277 • సికిందరాబాద్ 14—7—1974 ఆదివారం • 4 పేజీలు : 18 పైసలు

ప్రజా స్వామ్యానికి, జాతి విలువలకు ముప్పుగా పరిణమించిన ఉద్యమాలు

"మితవాద అభివృద్ధి నిరోధక వామపక్ష తీవ్రవాద శక్తుల" యత్నాలపై కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానంలో హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 13 (పి టి. ఐ) దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఉపయోగించుకొని దౌర్జన్యకాండను ప్రేరేపించడానికి, యువజనులను వెన్నుపట్టించడానికి, కీలకమైన రంగాలలో ఉత్పత్తి దెబ్బతీయడానికి "ఉద్దేశ పూర్వకంగా నిర్దిష్ట లక్ష్యంతో" జరుగుతున్న యత్నాలను గురించి కాంగ్రెస్ కార్యవర్గం నేడు దేశప్రజలకు హెచ్చరిక చేసింది.

ప్రజాస్వామ్యానికి, జాతీయ విలువలకు "కాంగ్రెస్ విధానాలను, కార్యక్రమాలను అమలు జరపడాన్ని నిరోధించడానికి" ఏర్పడిన "విపత్తును" ఎదుర్కొని పోరాడవలసిందిగా కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం ప్రజలను కోరింది.

దేశరాజకీయ పరిస్థితిపై కార్యవర్గం నేడు జరిపిన ఈ తీర్మానంలో పైన పేర్కొన్నట్టు.

మరో రెండు తీర్మానాలతోపాటు ఈ తీర్మానం ఈ నెల 19 నుండి జరగనున్న ఎ. ఐ. సి. సి సమావేశాలలో చర్చకు వస్తుంది

"మితవాద అభివృద్ధి నిరోధకులను, వామపక్ష తీవ్రవాదులను" అత్యంత నిశితంగా విమర్శిస్తూ, ఈ శక్తులు. స్వ ప్రయోజనపరవర్గాలవారు, పార్లమెంటేతరమైన పాసిస్టు ఒత్తిడి నిర్బంధ పనుల ద్వారా ఎన్నికల ఫలితాలను తారుమారు చేయడానికి యత్నిస్తున్నారని తీర్మానం పేర్కొన్నది.

నేడు విడుదల చేసిన మిగిలిన రెండు తీర్మానాలలో ఒకటి అంతర్జాతీయ పరిస్థితికి సంబంధించినది.

తీర్మానంలో కూడా ఈ దిగువ అంశాలున్నాయి:-

బీహార్‌లో ఉద్యమం దానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఎలాంటి పాత్ర? మితవాద రాజకీయ పక్షాలు, "ప్రజాస్వామ్య సూత్రాల ఉల్లంఘనకు" సైద్ధాంతికంగా వాదాన్ని చేకూర్చాయని తీర్మానం పేర్కొంటున్నది.

"అహింసా సూత్రాలోను, లక్ష్యాలు, వాటిని సాధించడానికి అనుసరించే మార్గాల మధ్య గల అవినాభావ సంబంధంలో విశ్వాసాన్ని పాటించే సంస్థలు వ్యక్తులు సేతం ప్రజాస్వామిక పద్ధతుల్లో ఎన్నికైన ప్రభుత్వాలను పార్లమెంటేతర పద్ధతుల ద్వారా కూలదోయాలని తలపెట్టడం జరుగుతున్నది."

"అధికారంలోకి వచ్చుకోవడానికి జరిపిన యత్నాలను సామాన్య ప్రజానీకం, పదేపదే వమ్ముచేసినందున మితవాద అభివృద్ధి నిరోధకులు, స్వ ప్రయోజనాపరవర్గాలవారు, ముందు చేసుకొన్న పథకం ప్రకారం నగ్న రూపంలో హింసాకాండకు తలపడ్డారు".

అత్యంత విషమమైన ఆర్థిక పరిస్థితిని, విషమమైన రాజకీయ పరిస్థితిగా స్వ ప్రయోజనాపరవర్గాల అనుయాయులు మారుస్తున్నారు.

"భారత ప్రజలు యావన్మంది దృఢంగా నిలచి, మన ప్రజాస్వామిక సంస్థలకు ఏర్పడిన ముప్పును ప్రతిఘటించాలి" అని తీర్మానం ఉద్బోధించింది

ఉన్నతాదర్శ ప్రేరితమైన తమ చెత్త స్వార్థాన్ని స్వ ప్రయోజనాపరవర్గాలవారు ప్రజాస్వామ్య వ్యవస్థకు పరాభవం పట్టించుకుంటూ జాగ్రత్త పడవలసిందిగా యువజనులకు ప్రత్యేకంగా ఈ తీర్మానం విజ్ఞప్తి చేసింది. సమానత్వం, న్యాయం కోసం శాంతియుత మార్గంలో పోరాటం సల్పవలసిందిగా యువజనులను తీర్మానం ఉద్బోధించింది

ఐటివిలో రైల్వే సమ్మెవల్ల ఏర్పడ్డ మైన పరిస్థితి నెదుర్కోవడంలో దృఢంగా వ్యవహరించినందుకు రాష్ట్ర ప్రభుత్వాలను తీర్మానం అభినందించింది.

అణుశక్తి పరీక్షపట్ల కార్యవర్గం హర్షం

న్యూఢిల్లీ, జూలై 13 (పి టి ఐ) పోకరణ్‌లో జరిపిన అణుశక్తి పరీక్ష భారతీయ వైజ్ఞానిక పతిభకు కార్యక్రమంగా పేర్కొంటూ అణుశక్తి విజ్ఞానాన్ని భారతీయుల ప్రయోజనాలకోసం, అస్త్రాలను నిర్మించేందుకు గాదని భారత ప్రభుత్వం మరల స్పష్టీకరించడం పట్ల హర్షం ప్రకటిస్తూ వచ్చేవారాంతంలో ఇక్కడ జరిగే అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశం తీర్మానాలను ఆమోదిస్తుంది

పలు అలీన రాజ్యాల వర్తమాన దేశాలు పారిశ్రామిక ప్రగతి సాధించిన దేశాలు అణుశక్తి సాధనలో భారతదేశం పదర్శించిన పతిభపట్ల భారతీయుల ప్రయోజనాలకే అణుశక్తిని వినియోగించడానికి భారతదేశం కట్టుబడి యుండడం పట్ల హర్షం వ్యక్తం చేయడం సంతృప్తి కలిగిస్తున్నదని కూడా ఎ.ఐ.సి.సి. తీర్మానంలో పేర్కొంటారు.

కారకాస్ సభలో ఆఫ్రికా విమోచన సంస్థలకు ప్రాతినిధ్యం

కారకాస్, జూలై 18 (రాయిటర్)

నమీబియాలకు సంబంధించిన శాసనాలపై ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన ఇక్కడ జరుగుతున్న మహాసభలలో పాలస్తీనా విమోచనోద్యమ సంస్థ ప్రతినిధులు, మరి పదకొండు ఆఫ్రికన్ విమోచనోద్యమసంస్థల ప్రతినిధులు పరిశీలకులుగా పాల్గొనడానికి సభ అంగీకరించింది.

ఇజేల్ ప్రతినిధి ఆగంతో విరసన ప్రకటిస్తుండగా, ఎదిపోటీలేకుండా ఆ సభపై విధంగా అంగీకరించింది.

జపాన్ ఉపప్రధాని రాజీనామా

టోక్యో, జూలై 12 (యు పి ఐ) జపాన్ ఉప ప్రధాని. ప్రధాని తనాకాకు మంత్రిమండలిలో ఒకరైనటకియో మికి రాజీనామా చేశారు.

ప్రధాని రాజకీయ విధానాలపట్ల నిరసనగా ఆయన రాజీనామాచేశారు అధికార పక్షమైన లిబరల్ పార్టీలోను, మంత్రివర్గంలోనుకూడా తీవ్రమైన సంక్షోభం ఉత్పన్నం కానుంది

హెలికాప్టర్‌పై నాగా విద్రోహుల కాల్పులు

భద్రతాదళాల ప్రధాన అధికారికి గాయాలు

కలకత్తా జూలై 18 (పి టి ఐ) ఐ ఎ ఎఫ్‌కు చెందిన పాటకాపర్ పోరాడ పి దోహాలు నిన్న కాల్పులు జరిపగా దాంట్లో పయనిస్తున్న నాగాప్రాంత భద్రతాదళాల ప్రధానాధికారి మేజర్ జనరల్ జి ఎన్ సిన్హా గాయపడ్డారని నేడిక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది

ఆయన ఎడమ తొడకు తుపాకీగుండు తగిలినది

జఖామావద్దగల సైనిక ఆసుపత్రిలో ఆయనను చేర్చారు.

కోహిమాకు తూర్పున 55కిలో మీటర్ల దూరంలోని జేసేపికి ఆయన వెడుతుండగా ఈ సంఘటన జరిగింది

కాల్పుల అనంతరం జఖామావద్ద హెలికాప్టర్ సురక్షితంగా దిగినది.

ప్రధాన సేనాని బెవూర్ ఢిల్లీకి తిరిగిరాక

న్యూఢిల్లీ, జూలై 18 (పి. టి. ఐ). భారత రక్షణ బలాల ప్రధాన సేనాని జనరల్ జి. జి బెవూర్ ఈనెల 5లో ఐదు రోజుల పర్యటన అనంతరం నేడిక్కడికి తిరిగి వచ్చారు

షేక్ అబ్దుల్లా అనుకూల ప్రతికూలవర్గాల కొట్లాట

బాష్పవాయు ప్రయోగం: 87 మంది పోలీసులతోసహా పలువురికి గాయాలు

శ్రీనగర్, జూలై 18 (పి టి ఐ)

షేక్ అబ్దుల్లా, మీర్వాయిజ్ ఫరూక్ అనుచరులుగా చెప్పబడుతున్న పత్యర్థి వర్గాలవారు నేడిక్కడ మధ్యాహ్నం నొహట్టా చౌక్‌లో సంఘర్షణలకు తలపడగా వారిని చెదరకొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం జరిపారు

ఇరువైపులవారు రాళ్ళు రువ్వుకోగా పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్, మరొక అధికారితోసహా పలువురు గాయపడ్డారు

ఆమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నేడిక్కడ ఏర్పాటైన బహిరంగసభలో పసంగిస్తూ "కశ్మీరుపై దర్శలకు పూనుకోకుండా ఆత్మరక్షణ చేసుకోవలసింది" అని తన అనుయాయులకు షేక్ అబ్దుల్లా పిలుపు ఇచ్చారు

రాళ్ళు రువ్విన సంఘటనలలో 87మంది పోలీసులు గాయపడ్డారనీ, అందులో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదనీ అధికార పతినిధి తెలిపారు.

పబ్లిసెట్ ప్రధాన అధ్యక్షుడు మీర్జా అఫ్జల్ బేగ్ నాయకత్వాన అమర వీరుల స్మారక చిహ్నం వద్దకు శోభాయాత్ర అర్పించడానికి వెడుతున్న ఊరేగింపుపై పాక్ అనుకూల అవామీ కార్యాచరణ సమితి అభిమానులు రాళ్ళు రువ్వడం మర్దనలకు దారితీసింది.

అంతకుముందు అవామీ కార్యాచరణ సమితి అధ్యక్షుడు మౌల్వీ మొహమ్మద్ ఫరూక్ నాయకత్వాన మరో ఊరేగింపు అక్కడికి వెళ్ళినది ఆయన తన అనుచరులను ద్వేషించి ప్రసంగిస్తూ కాశ్మీర్ వివాదంలో పాకిస్తాన్ కూడా ఒక పక్షమని అన్నారు

షేక్ అబ్దుల్లా తన ప్రసంగంలో పత్యర్థులను సరిగా విమర్శిస్తూ, వారు పగటి పూట భారతదేశాన్ని, రాత్రివేళలో పాకిస్తానను సుఖింపజేశారని అన్నారు.

పబ్లిసెట్ నిరాదాన్ని ప్రజలవద్దకు తీసుకెళ్ళి కార్యాచరణ సమితి చేస్తున్న ప్రచారం పక్షపాతమైనదని ఆయన అన్నారు

పబ్లిసెట్‌కు పత్యామ్నాయాన్ని కల్పించడం ద్వారా దాన్ని అంతం చేయాలని మా తండ్రి పబ్లిసిటీ నిర్ణయించినదని ఆయన అన్నారు.

"నేను ఢిల్లీలో మీర్వాయిజ్ ఫరూక్‌కు నమ్మకం లేకపోతే, ఆయన నిరాటంకంగా పబ్లిసెట్ జరిపించవచ్చు" అని అబ్దుల్లా అన్నారు

రెండుపక్షాలవారు ఆయుధబలంతోనో, కర్రలద్వారానో సమస్యను పరిష్కరించుకోవచ్చు. అంతకంటే భారత, పాకిస్తాన్ ప్రజలకు శత్రువులే.

(మిగతా 3వ పేజీలో)

టాంజానియాతో యుద్ధానికి ఉగాండా అధ్యక్షుని బెదరింపు

నైరోబి, జూలై 18, (ఎ.ఎఫ్.పి)

మాజీ అధ్యక్షుడు మిల్టన్ ఒబోటేకు మద్దతుపలికినూ ఉగాండాపై యుద్ధానికి సన్నాహాలు చేస్తున్నారని టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నెయరెరే, టాంజానియా అధ్యక్షుడు కెన్యెత్ కాండాపై ఉగాండా అధ్యక్షుడు ఈదిఅమీన్ నేడు ఆరోపించారు.

టాంజానియాపై యుద్ధానికి తెగగలమని ఆయన బెదరించారు.

భద్రాచలం తహసీల్ ఆఫీసు దగ్ధం

భద్రాచలం, జూలై 18 (పి టి ఐ)

నిన్నరాత్రి ఇక్కడ వస్త్రాల దుకాణంలో అగ్నిప్రమాదం సంభవించింది. అదేభవనంలోఉన్న తహసీల్దార్ కార్యాలయంతోసహా మొత్తం భవనం దగ్ధమైపోయింది

కొత్తగూడెంనుండి రప్పించిన అగ్నిమాపకదళాలు మంటలార్పేసరికి అర్ధరాత్రి అయినది.

పాకిస్తాన్ విభేదాలకు శాంతియుత పరిష్కారం

భారతదేశ విధానాన్ని పునరుద్ఘాటిస్తూ కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

న్యూఢిల్లీ, జూలై 18 (పి.టి.ఐ)

పాకిస్తాన్‌తో గల విభేదాలన్నిటికి "ఉభయపక్షాల మధ్య చర్చలు, శాంతియుత మార్గాలద్వారా" పరిష్కరించుకోవాలన్నదే భారతదేశ అభిమతమని కాంగ్రెస్ కార్యవర్గం అంతర్జాతీయ పరిస్థితిపై రూపొందించిన తీర్మానం పునరుద్ఘాటిస్తున్నది.

శాంతియుత ప్రయోజనాలకోసం భారతదేశం జరిపిన అణుశక్తిసాధనం పరీక్షను సాకుగా చెసుకొని, ఉభయదేశాల మధ్య జరగవలసి ఉన్న చర్చలను ఏకపక్ష నిర్ణయంగా పాకిస్తాన్ రద్దు చేయడంవల్ల, రెండుదేశాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పుకొనే యత్నాలకు కలిగిన అవరోధంపట్ల తీర్మానం విచారాన్ని వ్యక్త పరిచింది

శాంతియుతమైన, ఆర్థిక ప్రయోజనాల కోసం అణుశక్తి వినియోగాన్ని అభివృద్ధి చేయాలనే విధానానికి భారతదేశం కట్టుబడి ఉన్నదని స్పష్టంగా తెలుపుతూ మే 22న ప్రధాని ఇందిరాగాంధీ పార్లమెంటుకు లేఖ వ్రాసిన తదుపరికూడా పాకిస్తాన్ ఈవైఖరి అవలంబించడం మరింతగా శోచనీయమని తీర్మానం పేర్కొంటున్నది

ఉభయులకాలలో స్నేహపూర్వకమైన సంబంధాల పునరుద్ధరణకై బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ పదర్శించిన రాజనీతిజ్ఞతను తీర్మానం ప్రశంసించింది

బంగ్లాదేశ్, శ్రీలంకలతో సరిహద్దుల నిర్ణయంపై ప్రభుత్వం కుదుర్చుకొన్న ఒప్పందాలను కూడా తీర్మానం ప్రశంసించింది

భారత-శ్రీలంక ఒప్పందాన్ని "ఉభయ దేశాలమధ్య స్నేహసంబంధాల అభివృద్ధిలో చరిత్రాత్మక పరిణామంగా" తీర్మానం వర్ణించింది

అన్ని దేశాలతో స్నేహసంబంధాల అభివృద్ధి భారతదేశ లక్ష్యంగా తీర్మానం పేర్కొన్నది

అభిశంసన తథ్యమని నిక్సన్ సైతం భావిస్తున్న సూచన

వాషింగ్టన్, జూలై 18 (యు పి ఐ)

పార్లమెంటరీ కమిటీ తన అభిశంసనకు సిఫారసు చేయడం దాదాపుగా తథ్యమేనని అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌కూడా భావిస్తున్నారు అయితే పార్లమెంటు దిగువ సభ విస్తృత సమావేశం అందుకుసమ్మతించక పోవచ్చునని ఆయన ఇంకా ఆశిస్తున్నారని వైట్ హౌస్ అధికార పతినిధి పేర్కొన్నారు.

అభిశంసన తీర్మానం కమిటీ ఆమోదించగలదని వాటర్‌గేట్ కేసులో ముఖ్యన్యాయవాది జేమ్స్ కేర్ చేసిన పకటనలు అధ్యక్షుడికి తెలుసునని వైట్‌హౌస్ సమాచార కార్యాదికారి గెరాల్డ్ వారెన్ వివరించారు.

"కేర్ అంచనాలు సరియైనవేనని నేను విశ్వసిస్తున్నాను. ఈ వివరాలు అధ్యక్షుడికి ఆయన తెలిపారు" అని వారెన్ అన్నారు

కేర్ అంచనాలతో అధ్యక్షుడు ఏకీభవిస్తున్నారు అని ఆయన అన్నారు.

అభిశంసన జరిగితే దాని విచారణా పద్ధతులు తెలుపబడుతాయనే వివరమైనిక్సన్ తనకు అనుకూలంగనిపార్లమెంటు సభ్యులతో సంప్రదిస్తున్నారన్నదిగా మన్నారు.

పార్టీ, ప్రభుత్వ యంత్రాంగాల పునర్నిర్మాణానికి ఉద్యమం

యువజన కాంగ్రెస్‌కు కేంద్రమంత్రి దారియా విజ్ఞప్తి

పూనా, జూలై 18 (పి.టి.ఐ)

పార్టీని, పాలనాయంత్రాంగాన్ని అన్ని స్థాయిలలోపునర్నిర్మించేటట్లుగానిర్మాణాత్మకమైన రీతిలో ఒక పెద్ద వెలుపలికి నుకురావాలని అఖిలభారత యువజన కాంగ్రెస్‌కు కేంద్ర పణాళికాశాఖ సహాయమంత్రి మోహన్ ధారియా విజ్ఞప్తి చేశారు.

అది ఏనాడోరావలసిఉన్నదనిబొంబాయి, మహారాష్ట్ర, గుజరాత్, గోవాలకు చెందిన యువజన కాంగ్రెస్ పతినిధులు హాజరవుతున్న పశ్చిమమండల యువజనకాంగ్రెస్ సభలను నేడు ఇక్కడ ప్రారంభిస్తూ యువజన కాంగ్రెస్ సంకల్పించింది.

దేశంలో నేడు ఆందోళకర పరిస్థితి నెలకొనడానికి దరల పెరుగుదల, నిరాశ సరవసువుల కొరత, ఆర్థికరంగస్తబ్ధత, సాంఘిక అన్యాయం, వ్యత్యాసాలు, విపరీతమైన కమతకదారహత్యం. అవినీతి మొదలైన కారణాలను శ్రీ ధారియా అన్నారు.

"అంతటి తీవ్రమైన దుర్గతి ఏర్పడ్డ స్వల్పమైన చికిత్సతో పోయేదికాదు దానికి పెద్ద ఆపరేషన్ అవసరమనేది స్పష్టం" అని ఆయన అన్నారు

"దేశంలో ఎవరు తలితప్పమైతే ప్రమాదంలో చిక్కుకున్నదో, ఆయన తమకే ఆ మౌలిక మార్పు అవసరతను గుర్తించగలుగుతుంది ఒక్క అధికారపార్టీకే కాక, మన పారమెంటరీ సంస్థలూ, ప్రజాస్వామిక వ్యవస్థకూ, ప్రగతిశీల శక్తులకూ, పోలీస్ లక్ష్యాలకు కూడా నేడు పమాదం తటస్థించింది" అని ఆయన అన్నారు.

తుపానువంటి గందరగోళ పరిస్థితి నెలకొన్న నేడుయువతరం ఒక్కటే ఆతుపానునుసరియైన గతిలో పెట్టగలదనీ, అందు

(మిగతా 3వ పేజీలో)

ఎర్లిక్‌మాన్ దోషిగా న్యాయస్థానం తీర్పు

డేనియల్ విల్‌బర్గ్ డాక్టరు కార్యాలయంలో అక్రమంగా దొరకబడిన కేసులో "నిక్సన్‌కు అత్యంత సన్నిహితుడు. సహాయాధికారి" అయిన జాన్ ఎర్లిక్‌మాన్‌ను దోషిగా న్యాయస్థానం తీర్పు చెప్పింది.

ఈ నేరం జరిగినప్పుడు ఎర్లిక్‌మాన్ అధికారిగానే వ్యవహరించినట్లు 11 మంది సభ్యులతో కూడిన జ్యూరీ తీర్పుచెప్పింది.

వాటర్‌గేట్ సంబంధమైన కేసులో శిక్షపొందిన వారందరిలోకి ఎర్లిక్‌మాన్ అత్యున్నతాధికారి.

మధ్యప్రదేశ్ మంత్రివర్గంలో ఐదుగురికి ఉద్వాసన

ముగ్గురు కొత్తమంత్రుల ప్రమాణ స్వీకారం: సంవత్సరాంతంలోగా మరికొన్ని మార్పులు

భోపాల్, జూలై 17 (పి.టి.ఐ) ఐదుగురు పాతమంత్రులకు, ఉద్వాసన, ముగ్గురు కొత్తవారికి స్థానం కల్పించడంతో మధ్యప్రదేశ్ మంత్రివర్గ పునర్నిర్మాణ ప్రథమఘట్టం నేడు ముగిసింది.

నేడు కొత్తమంత్రుల ప్రమాణ స్వీకారానంతరం విలేకరులతో మాట్లాడుతూ మిగిలిన 20 మంది మంత్రుల రాజీనామాలు ఈ నెలలోనే ఉంటాయని ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి అన్నారు తమ మంత్రివర్గంలోని మొత్తం 25 మంది మంత్రుల రాజీనామాలను గత సోమవారం వారు శ్రీ సేథి కి సమర్పించారు

ఈ సంవత్సరాంతంలోగా తమ మంత్రివర్గంలో మార్పులు మరి రెండుమూడు దఫాలుగా జరగవచ్చునని ఆయనఅన్నారు

నేడు ప్రమాణస్వీకారం చేసిన కొత్త మంత్రులు శ్రీ గజేంద్రరాయ్‌జన్ ర్, శ్రీ గులాబ్‌చంద్ తామోటి, శ్రీమతి దేవేంద్ర కుమారి నిర్వహించే మంత్రిత్వశాఖలను రేపు పకటిస్తారు నేడు ప్రమాణస్వీకారము చేయవలసిఉన్న నాలుగవ మంత్రి శ్రీ సూరికిష్టయ్య అందుబాటులోలేరు.

ప్రస్తుత మంత్రుల శాఖలలోకూడా కొన్ని మార్పులు చేయాలని సంకల్పించినట్టుముఖ్యమంత్రి పేర్కొన్నారు

ఇప్పుడు బలం పెరిగినదని భావిస్తున్నారా అని ప్రశ్నించగా, "మంత్రివర్గ పునర్నిర్మాణం గురించి కొంత సంశయించినా బలహీనంగా ఉన్నట్టు నే నెన్నడు అనుకోలేదు" అని శ్రీ సేథి అన్నారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రివర్గంలో మార్పులు చేయడంవల్ల విక్షుబ్ధతాయని తాను అనుకోవడంలేదని ఆయన అన్నారు.

నదపీవిరమణ చేసిన మంత్రులకు తమకూ మధ్య పూర్తిగా సద్భావన ఉన్నదనీ, వారిలో ఎవరినైనా తానేమి దోషాలు ఆపాదించలేదనీ ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రివర్గ పునర్నిర్మాణం విషయంలో అధిష్ఠానవర్గం తనకుపూర్తిస్వేచ్ఛ ఇచ్చినదని శ్రీ సేథి పునరుద్ఘాటించారు.

జయప్రకాశ్‌కు బొంబాయిలో స్వాగతం

బొంబాయి, జూలై 18 (పి టి ఐ) సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నాలుగురోజులపాటుగడిపేందుకై వారాంతదినేడు ఉదయంఇక్కడికివచ్చారు.

హౌరా బొంబాయిమెయిల్ నేడు ఉదయం 8-40 గంటలకు విక్టోరియా టెర్మినస్ స్టేషన్‌లో రెండువేలమంది జయధ్వానాలతో ఆయనకు స్వాగతం చెప్పారు

పైలెట్ లేకుండా నడిచే విమానం దేశంలో తయారీ

బెంగుళూర్, జూలై 18 (పి. టి ఐ)

పైలెట్ (పోషకుడు) లేకుండా నిర్దిష్ట గమ్యానికి చేరుకోగల వైమానిక శకటాన్ని మనదేశంలోని ఎయిరోనాటిక్స్ అభివృద్ధి సంస్థ నిన్న జయపదంగా పయోగించినట్టు అధికారి పకటన పేర్కొంటున్నది

"టార్గెట్ డోవ్" అనే ఈ పాదన పయోగాత్మకదశలో అత్యంతధ్యాసాలకు వినియోగిస్తారు. తదుపరి విమానాలకు ఈ యంత్రాన్ని అమర్చుకోవచ్చు.

ఎయిరోనాటిక్స్ అభివృద్ధిసంస్థకుచెందిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, శ్రీ వివేక్ సిన్హా నాయకత్వాన రూపొందించిన యంత్రాలు. సూపర్‌సోనిక్ వేగాన్ని సైతం అందుకోగలవు అంతేకాక ఈ సాధనం గగనతల పరిశోధనాసంస్థలు రూపొందించే వివిధ పక్రియలకు సైతం ఉపకరిస్తుంది.

ఎరువులకు సబ్సిడీ అభ్యర్థన తిరస్కృతి

చండీగఢ్, జూలై 18 (పి టి ఐ)

ఎరువులకుసబ్సిడీ ఇవ్వాలన్న పంజాబ్ హర్యానా రైతుల కోర్కెను కేంద్రఆహార, వ్యవసాయశాఖమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు తోసిపుచ్చారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇక్కడ హర్యానా రైతుల సమావేశంలో ప్రసంగిస్తూ వారి కోర్కెను ప్రభుత్వం అంగీకరించడానికి ఎందుకు సాధ్యంకాదో కారణాలను వివరించారు. ఎరువులకు ఇచ్చేసబ్సిడీ మొత్తాన్ని ప్రజలపై కొతపన్నుల ద్వారా సేకరించవలసి ఉంటుంది. ఆ పన్నులను తమరాష్ట్రీయులకే, సబ్సిడీ ప్రయోజనం రైతులకు అందిన దానికి ప్రభుత్వం వ్యయాన్ని భరించవలసివస్తుంది. సబ్సిడీ మొత్తం ఎంత ఉంటుందో ఇంచుమించుగా దానికి సమాన మొత్తం పన్నుల వసూలుకై ఖర్చు అవుతుంది ఎరువుల ధరలు ప్రపంచవ్యాప్తంగా పెరిగాయి. దానికి బాధ్యత కేంద్ర ప్రభుత్వం కాదని ఆయన అన్నారు

వ్యవసాయం లాభసాటిదిగా ఉండేట్టు చూడడానికి వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర లభించే రీతిలో చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, అయితే వినియోగదారు ప్రయోజనాలను ప్రభుత్వం విస్మరించలేదని కేంద్రమంత్రి తెప్పారు.

రేపు ఆర్.టి.సి. సిబ్బంది నిరసన దినం

హైదరాబాదు, జూలై 18

ఈ నెల 15 వతేదీన ఉపవాసంనేడు కార్యాలయాలలో పనిచేయాలని ఆర్.టి.సి మినిస్టీరియల్ సిబ్బంది సంఘం తన సభ్యులను ఆదేశించింది సంఘం కోర్కెలను పురస్కరించుకొని సంఘ అధ్యక్షుడు శ్రీ ఏ. వి. కె రావ్యులు సాగిస్తున్న నిరవధిక నిరాహారదీక్ష దృష్ట్యా ఈ నిరసనం గైకొన్నట్టు కార్యదర్శి శ్రీ పి. రామ మోహనరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కార్మికమంత్రి నెల్లిమర్ల సందర్శన

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ ఎల్ లక్ష్మణదాస్ ముఖ్యమంత్రి పంపగా నేడు నెల్లిమర్ల జూట్‌మిల్స్ సందర్శించి లేదు అధికారు హత్య పోలీసుల కాల్పులను గురించి స్వయంగా దర్యాప్తు జరిపి విశాఖపట్టణం తిరిగి వచ్చారు. ఆయన నేడు హైదరాబాదు వెళ్లి ముఖ్యమంత్రికి ఈ విషయాలు వివరిస్తారు.

మృతుడైన లేబర్ ఆఫీసరు తండ్రి స్వర్గీయ బుద్ధవరపు నారాయణమూర్తి రాష్ట్ర పభుత్వ న్యాయశాఖ కార్యదర్శిగా పనిచేశారు

లేబర్ ఆఫీసర్ హత్యపై ఖండన

హైదరాబాద్ నెల్లిమర్ల జూట్‌మిల్స్ లేబర్ ఆఫీసర్, జగన్నాథరావును కార్మికులు కొట్టిచంపిన సంఘటనపట్ల దిగ్భ్రమ పకటిస్తూ పర్సనల్ మేనేజర్ రాష్ట్ర సంఘం నిన్న తీర్మానం ఆమోదించింది.

ఈ నెల 10వ తేదీన నెల్లిమర్ల జూట్‌మిల్స్ కార్మికులు ఆ లేబర్ ఆఫీసరునుకొట్టి చంపిన విషయంలో పోలీస్ కాల్పులలో నలుగురు కార్మికులు మృతిచెందిన విషయం పాఠకులకు విదితమే.

పర్సనల్ మేనేజర్ భారతీయ రాష్ట్ర కార్మిక సంఘం నిన్న ఇక్కడ సమావేశమై ఆ తీర్మానం ఆమోదించింది. ఆ సంఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఆసంస్థ తన సానుభూతి తెలిపింది.

ఎటిపరిస్థితులలోనూ దౌర్జన్య సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత మేనేజ్‌మెంటుపైన, కార్మిక సంఘాలపైన ఉన్నదని తీర్మానంలో పేర్కొన్నారు.

వైల్లో ప్రయాణం చేస్తున్న పోలీస్ అధికారి కత్తిపోట్లవల్ల మృతి

అహమ్మదాబాద్, జూలై 18 (పి. టి. ఐ) గుజరాత్ రాష్ట్ర డిప్యూటీ జనస్పెక్టర్ జనరల్ శ్రీ దిల్బాగ్‌సింగ్ బాపేలా నిన్న రాత్రి సోమవారం మెయిల్‌లో వసుకాస్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణం చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు ఆయనను హత్య చేసినట్టు రాష్ట్రపోలీస్ పధాన కార్యాలయానికి అందిన వార్తలు తెలియజేశాయి.

గాయపడిన శ్రీ బాపేలాను అ మేలీ ఆస్పత్రికి చేర్చారు కాని తీవ్రంగా గాయపడిన ఆయన మృతి చెందారు

రాజకోట్ డివిజన్ పోలీస్ డిప్యూటీ జనస్పెక్టర్ జనరల్‌ను అ మేలీ దర్యాప్తుకై పంపారు. కుక్కలను ఇతర సిబ్బందిని కూడా అ మేలీకి పంపారు.

శ్రీ బాపేలా అహమ్మదాబాద్ పోలీస్ డిప్యూటీ జనస్పెక్టర్ జనరల్ బాధ్యతలే కాక సంఘర్షణ సెంటర్ బైట్ సూపరింటెండెంట్ బాధ్యతలుకూడా నిర్వహిస్తున్నారు.

ఆయన జూనాగఢ్‌లో పోలీసుశాఖలో కొన్ని విషయాలపై దర్యాప్తు జరిపి ఛాన్మ్యదాబాద్‌కు తిరిగి వస్తుండగా ఈహత్య జరిగింది

శ్రీ బాపేలా పయాణం చేస్తున్న వస్తు కాస కంపార్ట్‌మెంటులో మూడు గదులున్నాయి. ఒక గదిలో శ్రీ బాపేలా రెండవ గదిలో ఒక డాక్టర్ మరోగదిలో అహమ్మదాబాద్‌లోని ఒక వ్యాపారసంస్థకు చెందిన పనుల ఉద్యోగి ఉన్నారు.

రెలు కుకావల్ స్టేషన్ వదిలిన కొదీ సేపట్లో శ్రీబాపేలా ఉన్న కంపార్టుమెంట్ తలుపులను ఎవరో తడుతున్నట్టు విని శ్రీ బాపేలాగది బయటకువచ్చి వుడ్‌బోర్డుపై ఇద్దరు వ్యక్తులు కనబడిగా కంపార్టుమెంట్ తలుపు తెరిచారు. ఆయన తలుపుతెరవడంతోటే ఆయనపూ లోపలికి పవేశించి ఆయనను కత్తులతో పొడిచి తీవ్రంగా గాయపరచి పారిపోయారు. గాయాలమంటి రక్తం కారిపోతున్న శ్రీ బాపేలా ఆలారం చెన్ లాగి రైలును ఆపి గార్డు రాగానే తనను గాయపరచి పారిపోయిన ఇద్దరినుంగతి వివరించి చెప్పారు.

తర్వాత శ్రీ బాపేలాను అ మేలీ ఆస్పత్రికి చేర్చారు కాని ఆయన అక్కడ మరణించారు.

ఆయనకు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

'పార్టీ, ప్రభుత్వ యంత్రాంగాల పునర్నిర్మాణానికి ఉద్యమం'

యువజన కాంగ్రెస్‌కు కేంద్రమంత్రి దారియా విజ్ఞప్తి

(పూర్తి వార్త 3 పేజీలో)

ఎర్లి

పంచాంగం

ఆదివారం, జూలై 14

[illegible] నామ సంవత్సరం, ఆషాఢ మాసం, కృష్ణ నవమి తదియం గం. 8-[illegible] వరకు తదుపరి దశమి తరణి [illegible] తెలియజేయుచున్నాము. గం. 5-17 [illegible] వరకు. తదుపరి కృత్తిక నక్షత్రం. సూర్యాస్తమం గం. 1.57 నిముల ప్రస్తుత సూర్యోదయం గం. 2.38 నిముల వరకు [illegible] సర్వసాధారణముగా [illegible]

[illegible] కిడారంగ సంబంధ [illegible] పనులలో గృహసహితయందు మార్పులకు, ఉద్యోగ ప్రయత్నములకు శుభము. [illegible] సాయంసమయము వ్యాపారపు ఒప్పందములకు, విహారంగ నడతలకు శుభము.

వ్యాపారరంగం:- పండితులంగారములు స్థాకులు షేధ రర పాటును. నూనెలు మానగింజలు, పత్తి, జనపనార యితర తరముగా నుండును.

ఆంధ్రభూమి

ఆదివారం, జూలై 14

'కనీసం 25 వేలు'

కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి

డాక్టర్ కరణ్‌సింగ్‌గారు మొన్న ఢిల్లీలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ బీహార్‌లో మహుచిక వ్యాధిసోకి చనిపోయిన వారి సంఖ్య "కనీసం 25 వేలు" ఉంటుందని అంగీకరించారు:- కనీసం అనే మాట గమనించదగినది:- మృతుల సంఖ్య అంతకంటె ఎక్కువ ఉంటుందనే ధ్వని ఆయన మాటల్లో ఉంది:- నిజానికి 25 వేలు చాల తక్కువ అంచనా:- వాస్తవం తెలిసిన వారు చెబుతున్న ప్రకారం ఈ సరికి మహుచిక వ్యాధివల్ల బీహార్‌లో సుమారు 80 వేల దాకా మరణించారు:- నికరమైన అంకెలు సేకరించడానికి బీహార్ ప్రభుత్వం ప్రయత్నించలేదు:- ఇంతటి మోదవిషాదానికి బాధ్యత వహించవలసింది బీహార్ ప్రభుత్వమేనని కరణ్‌సింగ్‌గారు బాహాటంగా చెప్పారు:- బీహార్ ప్రభుత్వం మాత్రం పాపం ఏం జేస్తుంది? అక్కడ గఫూర్‌గారి మంత్రివర్గం క్షణక్షణ మూ మూడా రాజకీయాల తగాయిదాలలో మునకలువేస్తుంది:- శ్రీ గఫూర్‌గారు ఒకే ఒక ఉన్నతాశయంతో అహరహమూ శ్రమిస్తున్నారు:- ఎలాగైనా సరే పదవిని రక్షించుకోవాలన్నదే ఆయన ఆశయం:- ఏ తత్ సాధనలో ఆయనకు ఇతర విషయాలు పట్టించుకోవడానికి నిముషం తీరికలేదు:- మాసాల క్రితం బీహార్‌లో మహుచిక వ్యాధి పొడసూపి కార్చిచ్చువలె చెలరేగుతున్నది:- నిన్న మొన్నటివరకూ బీహార్ ప్రభుత్వం కదలలేదు:- వేలాది అభాగ్యులు ఈగలవలె చనిపోతూంటే చూస్తూ కూర్చుంది:- డాక్టర్ కరణ్‌సింగ్‌గారు, "ఇలాంటి సందర్భాలలో కేంద్రం ఒకటి ఏమీ చేయలేదు:- రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో పూర్తిగా సహకరిస్తే తప్ప కేంద్రం తనంతటతానుగా చేయగలిగింది తక్కువ" అన్నారు:- నిజమే మరి:- మహుచిక వ్యాధి అనేది రాష్ట్రాధికారాల పరిధిలోనికి వస్తుంది:- బీహార్ మంత్రి మండలికా తీరికలేదు:- ఈలోగా వ్యాధి విస్తరిస్తున్నది:- కీడులో మేలన్నట్లుగా జనాభా నియంత్రణకు మహుచిక వ్యాధి తోడ్పడుతున్నదని గఫూర్ మంత్రివర్గం క్షణక్షణ మూ మూడా రాజకీయాల తగాయిదాలలో మునకలువేస్తుంది:- శ్రీ గఫూర్‌గారు ఒకే ఒక ఉన్నతాశయంతో అహరహమూ శ్రమిస్తున్నారు:- ఎలాగైనా సరే పదవిని రక్షించుకోవాలన్నదే ఆయన ఆశయం:- ఏ తత్ సాధనలో ఆయనకు ఇతర విషయాలు పట్టించుకోవడానికి నిముషం తీరికలేదు:- మాసాల క్రితం బీహార్‌లో మహుచిక వ్యాధి పొడసూపి కార్చిచ్చువలె చెలరేగుతున్నది:- నిన్న మొన్నటివరకూ బీహార్ ప్రభుత్వం కదలలేదు:- వేలాది అభాగ్యులు ఈగలవలె చనిపోతూంటే చూస్తూ కూర్చుంది:- డాక్టర్ కరణ్‌సింగ్‌గారు, "ఇలాంటి సందర్భాలలో కేంద్రం ఒకటి ఏమీ చేయలేదు:- రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో పూర్తిగా సహకరిస్తే తప్ప కేంద్రం తనంతటతానుగా చేయగలిగింది తక్కువ" అన్నారు:- నిజమే మరి:- మహుచిక వ్యాధి అనేది రాష్ట్రాధికారాల పరిధిలోనికి వస్తుంది:- బీహార్ మంత్రి మండలికా తీరికలేదు:- ఈలోగా వ్యాధి విస్తరిస్తున్నది:- కీడులో మేలన్నట్లుగా జనాభా నియంత్రణకు మహుచిక వ్యాధి తోడ్పడుతున్నదని గఫూర్ మంత్రివర్గం అంటుంది:- వ్యాధితో పోరాడడానికిబదులు తన రాజకీయ ప్రత్యర్థులతో పోరాడుతూ హాయిగా కాలక్షేపం చేస్తున్నారు. సకల వస్తువుల ధరలూ, రాజకీయ అవినీతీ పెరిగి జాతీయ జీవితం ఉక్కిరి బిక్కిరి అవుతున్నది:- మన దేశంలో అన్నింటికీ విలువ ఉందిగాని మానవ ప్రాణం మాత్రం కారుచవక అని ప్రభుత్వాల భావన.

దానికి జాతీయ పత్రికలు కొంచెమైనా కృషిచేయకపోతే:- మృతుల సంఖ్య అయిదారు వేలుంటుందని ఆ మధ్య పత్రికలు ప్రకటిస్తే బీహార్ ప్రభుత్వం ఆ వార్తను ఖండిస్తూ అది అతిశయోక్తిని పేర్కొన్నది:- ఇప్పుడు సాక్షాత్తూ కేంద్ర ఆరోగ్యమంత్రిగారే కనీసం 25 వేల మంది చనిపోయినట్లు చల్లటి కబురు చెప్పారు:- మృతుల ఆత్మ శాంతించుగాక! వాళ్ళ ఖర్మ అలా రాసిపెట్టిఉంచే గఫూర్ ప్రభుత్వమేం చేస్తుంది? బీహార్‌లో జిల్లా ఆరోగ్యశాఖాధికారులు తమ బాధ్యతను సరిగా నిర్వర్తించలేదని కరణ్‌సింగ్‌గారన్నారు:- మంత్రి వర్యులకే లేని బాధ్యత అధికారుల కెలా వస్తుంది?

మాసాల తరబడి బీహార్‌లో మహుచిక వ్యాధి వ్యాపిస్తే గఫూర్ మంత్రివర్గం చేష్టలుడిగి కూర్చుంటే కేంద్రం సైతం చూసూకూర్చుంది:- వచ్చేవారం బీహార్‌వెళ్ళి పరిస్థితుల్ని స్వయంగా తనిఖీచేస్తామని డాక్టర్ కరణ్‌సింగ్‌గారన్నారు:- దేశంలో టీకాలమందుకు కొరత లేదట:- అంచేత బీహార్‌లో సమృద్ధిగా టీకాల మందుఉంది, పేరుకు అక్కడొక ప్రభుత్వముంది, బ్రహ్మాండమైన ఆరోగ్యశాఖఉంది, అన్నీ ఉన్నాయిగాని ప్రజలు మాత్రం మహుచి సుడిగుండంలో చిక్కుకొని దిక్కుమాలినచావు చస్తున్నారు.

మన పుణ్యభూమిలోకాక ఇలాంటి ఘోరసంఘటనలు ఇంక ఏదేశంలోనైనా జరిగితే మొత్తం దేశం అట్టుడికిపోయేది. పాలకుల సింహాసనాలు చలించిపోయేవి:- మొత్తం జాతి ఆ విషాదాన్ని ఎదుర్కోవడానికి నడుంబిగించేది:- కరణ్‌సింగ్‌గారన్నట్లుగానే పోనీ 25 వేల మంది మరణించినా అదిమాత్రం తక్కువ సంఖ్యా? ఒకమాదిరి యుద్ధాలలోకూడా అంతదారుణమైన ప్రాణనష్టముండదు:- వరదలు, వానలు, తుఫానులు భూకంపాలలోకూడా అంతమంది చనిపోరు:- ఇంతకూ నేటి నాగరిక ప్రపంచంలో మహుచి అనేది చాలా దేశాలలో ఒక గతకాలపు స్మృతిగా మాత్రమేఉంది:- సభ్య దేశాలలో ఎక్కడా ఇవాళ మహుచి వ్యాధిలేదు:- అక్కడి ప్రభుత్వాలు పట్టుదలతో కృషి చేసి మహుచి అనేదిరాకుండా తుడిచిపెట్టేశాయి:- బీహార్ ప్రభుత్వం మొదట్లోనే మేలుకొంటే ఇంతటి ఘోరవిపత్తు వచ్చిపడేదికాదు:- జాతీయ పత్రికలు అనబడేవికూడా ఈ విషయాన్ని దేశానికి తెలియకండా మరుగుపరచి బాధ్యతారహితంగా ప్రవర్తించాయి:- మొత్తం మీద జాతీయ అంతరాత్మ కొడిగట్టిపోయింది:- భారతదేశం ఆధునిక యుగంలోకి ప్రవేశించిందనీ, వైజ్ఞానిక రంగంలో శరవేగంతో ప్రగతి సాధిస్తున్నదనీ మన పాలకులు ప్రగల్భాలు పలుకుతున్నారు:- నిన్నగాక మొన్న భారతదేశం అణుశక్తి పాటవ పరీక్ష జరిపింది:- బీహార్‌లో మాత్రం మహుచిక వ్యాధిని ప్రభుత్వం అరికట్టలేకపోతున్నది:- గఫూర్ మహాశయులు తన రాష్ట్రంలో చెలరేగుతున్న అంటువ్యాధితో పోరాడడానికిబదులు తన రాజకీయ ప్రత్యర్థులతో పోరాడుతూ హాయిగా కాలక్షేపం చేస్తున్నారు. సకల వస్తువుల ధరలూ, రాజకీయ అవినీతీ పెరిగి జాతీయ జీవితం ఉక్కిరి బిక్కిరి అవుతున్నది:- మన దేశంలో అన్నింటికీ విలువ ఉందిగాని మానవ ప్రాణం మాత్రం కారుచవక అని ప్రభుత్వాల భావన.

సత్తుపల్లితాలూకాకా అభివృద్ధికి కృషి

ఖమ్మం, జూలై 13 (పి.టి.ఐ)

ఖమ్మం జిల్లాకలెక్టరు శ్రీ ఆర్ పార్థసారథి సత్తుపల్లిలో వన్యజాతుల బాలికల హాస్టల్, ఒక పశుచికిత్సా కేంద్రం, పంచాయితీఫారం, పంచాయతీ షాపులకు గత గురువారం శంకుస్థాపన చేశారు.

సత్తుపల్లి తాలూకాను అభివృద్ధి పరచడానికి తాలూకా శ్రద్ధవహించి పనిచేస్తున్న శ్రీ జలగం వసంతరావు ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించారు. శ్రీ వసంత్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కుమారుడు.

తాలూకా కేంద్రమైన సత్తుపల్లికి గల పాదాన్యతదృష్ట్యా ప్రభుత్వం మంచినీటి సరఫరా పథకాన్ని కూడా మంజూరు చేయగలదని కలెక్టరు హామీ ఇచ్చారు.

సత్తుపల్లిలో ప్రసూతి ఆసుపత్రి కేంద్రం కోసం కూడా 25 వేల రూపాయలు మంజూరు చేసినట్టు కలెక్టరు తెలియజేశారు.

కలెక్టరు శంకుస్థాపన వాటిలో వన్యజాతుల హాస్టల్‌కు 60 వేలు, పశుచికిత్సా కేంద్రానికి 20 వేలు పంచాయతీఫారంకు 25 వేలు, పంచాయతీ దుకాణాలకు 21 వేలు వ్యయం కాగలవని అంచనా.

సత్తుపల్లి తాలూకాలో అధికారులుబడి నిచ్చే విత్తనాలకోసం 18 పాడిమిక పరపతి సంఘాలకు చెందిన 710 మంది సభ్యులకు 9 లక్షల రూపాయలు కూడా కలెక్టరు పంపిణీచేశారు.

బెతుపలి గంగారాం, సిద్ధారం గ్రామాల హరిజనులకు 40 ఇళ్లస్థలాలకు పట్టాలు, 86 బంజరురూముల పట్టాలు కూడా అయన ఇచ్చారు.

కార్మిక కాలనీల కేటాయింపు సమస్య

హైదరాబాద్, జూలై 13

జంటనగరాలలోని కార్మికుల వసతి వాడలలోని ఇళ్ళను ప్రస్తుతం వాడలో ఉంటున్న వారికి అద్దె, కొనుగోలు పద్ధతిపై కేటాయించాలంటే వారు మొత్తం ధరలో 10వ వంతుపైకం చెల్లించవలసి ఉంటుందని రాష్ట్ర కార్మికశాఖ ఇటీవల ఒక ప్రకటన చేసినది. వెయినుండి పదహారువందల రూపాయలవరకు ఉండే ఈ పదవ వంతు పైకం చెల్లించేటంతటి ఆర్థిక స్థోమత కార్మికులకు లేదని, అందువల్ల ఈ పైకం విలువ తగ్గించాలని జంటనగరాల కార్మిక కాలనీ వాసుల సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. ఎల్లయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

కార్మికుల యజమానుల నుండి, లేదా వారి ప్రావిడెంట్ ఫండు నుండి ఈ పైకం పొందడానికైతే అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు.

కార్మికుల వసతి వాడలలో రోడ్లు, మంచినీటి సదుపాయాలు కల్పించాలని శ్రీ ఎల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు.

'చిన్న నీటివనరులపై దృష్టి కేంద్రీకరణ'

సిరిసిల్ల సమితికి ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రభూమి విలేఖరి)

సిరిసిల్ల, జూలై 13

పోరంపాడు ప్రాజెక్టు నుండి నీరు లభించే అవకాశం లేనందున సిరిసిల్ల పంచాయతీ సమితిలో చిన్న నీటి వనరులు సుదృఢతరమౌ నీటి వనరులు, లిఫ్టు ఇరిగేషన్ పథకాలపై దృష్టి కేంద్రీకరించాలని ముఖ్యమంత్రి వెంగళరావు సూచించారు.

సిరిసిల్ల పంచాయతీ సమితి సభ్యుల సమావేశంలో నేడు ఇక్కడ ప్రసంగిస్తూ ఆయన పెద్దిరంగా సూచించారు.

సిరిసిల్ల గనులలో ఇప్పుడు 50 లక్షల టన్నుల మేర బొగ్గు లభిస్తున్నదనీ, ఆ బొగ్గు త్రవ్వకాన్ని రానున్న ఐదేళ్ళలో ఒకకోటి 20 లక్షల టన్నులకు పెంచనున్నారని ఆయన చెప్పారు.

ఇదే కరీంనగర్ జిల్లాలోని రామగుండం వద్ద రెండు వేలమెగావాట్ల ఉత్పాదక శక్తికల సూపర్ థర్మల్ కేంద్రం నిర్మాణం కాబోతున్నదని ఆయన చెప్పారు. దానికి 500 కోట్ల రూపాయల వ్యయమవుతుందని ఆయన అన్నారు.

రాష్ట్రానికి ఎరువులకోటా పెంచగలమని కేంద్ర హామీ ఇచ్చినదనీ చెప్పారు.

హరిజనులకు ఇప్పుడు ఇళ్ళ స్థలాలు మంజూరు చేస్తున్నట్టు ఆయన చెప్పారు.

అభివృద్ధి కార్యక్రమాలపై నిర్ణయానికి గాను జిల్లాలోని శాసనసభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టుకూడా ఆయన చెప్పారు.

పంచాయతీరాజ్ సంస్థలు జయప్రదం కావడమనేది సంస్థలు నిర్వహించే వారి ఉత్సాహంపై ఎక్కువ ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలోని లోపాలు క్రొత్తచట్టంవల్లతొలగిపోగలవని ఆయన అన్నారు.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు అసమ్మేళనానికి అధ్యక్షత వహించారు.

సిరిసిల్ల పంచాయతీసమితి అధ్యక్షుడు వెంకటరెడ్డి అంతకుముందు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎమ్. సత్యనారాయణ, శ్రీ భూపతి ప్రభృతులు ప్రసంగించారు.

నగరంలో పలుచోట్ల నేడుఅమ్మవారి జాతరలు

హైదరాబాద్, జూలై 13

నగరంలో వివిధ ప్రాంతాలలో రేపు, ఎల్లుండి మహాకాళి జాతరలు జరుగుతాయి.

రామ్‌కోటిలోని మహాకాళి దేవాలయం రేపు ఉదయం 8 నుండి 9 గంటల వరకు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. సాయంత్రం 4-30 గంటలకు దేవాదాయ శాఖ మంత్రి రాజా సాగి సూర్యనారాయణరాజు దేవీ దర్శనం చేసుకుంటారు. ఆరు గంటలకు ఫలహారపుబండిని ఊరేగిస్తారు రాత్రి 8 గంటలకు డోలోత్సవం జరుగుతుంది.

ఆమరునాడు అంటే సోమవారంనాడు మధ్యాహ్నం రెండు గంటలకు 'రంగం' మూడు గంటలకు గావుపట్టే కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటలకు బలిగంప' ఊరేగింపు, ఐదుగంటలకుదేవి ఊరేగింపు జరుగుతుంది.

పంజాగుట్ట

పంజాగుట్టలో పతాపనగర్ బస్తీ కమిటీ ఆధ్వర్యంలో మైసమ్మ దేవాలయంలోనూ పోచమ్మదేవాలయంలోనూ ఈనెల 14న మహాంకాళిపూజ జరుగుతుంది. దేవాలయాల కమిటీ అధ్యక్షుడు శ్రీ నారాయణరెడ్డి పర్యవేక్షణలో బోనాల కార్యక్రమం కూడా జరుగుతుంది.

మైసమ్మ దేవాలయం కమిటీ కన్వీనర్ శ్రీ వై. లక్ష్మయ్య, కార్యవర్గసభ్యులు శ్రీయుతులు కె.ఎమ్, భద్రయ్య, వి గోపాల్ కె. నరసింహ, ఎమ్. వెంకటస్వామి ఎమ్. రాములు ఆ దేవాలయంవద్ద మహంకాళి పూజలు నిర్వహిస్తారు

పోచమ్మ దేవాలయం కమిటీ కన్వీనర్ శ్రీ ఎన్. దేవరెడ్డి, కార్యవర్గసభ్యులు శ్రీయుతులు బి యాదయ్య, ఎ. హాపారావు ఎ. బాగయ్య, పి. ప్రభాకరరావు, జి వెంకటస్వామి పోచమ్మదేవాలయంవద్ద మహంకాళి పూజలు నిర్వహిస్తారు.

కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యాన రేపు చిత్రారమ్య జాతరను ఏర్పాటు చేసినట్టు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు దేవికి పూజలు జరుగుతాయి. బోనాలు సమర్పిస్తారు.

లాల్‌దర్వాజ

లాల్‌దర్వాజలోని మహాకాళి దేవాలయంలో రేపు ప్రాతఃకాలం నాలుగు గంటలకు 'బలిహరణ' కార్యక్రమం జరుగుతుంది. ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటలవరకు బోనాలు సమర్పిస్తారు.

కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణ రాజు ప్రభృతులు అమ్మవారిని దర్శించుకుంటారు.

ఆ మరునాడు అంటే సోమవారంనాడు ఉదయం 8 గంటలకు ఘటాభిషేకం, మధ్యాహ్నం 3 గంటలకు పోతరాజు సాత్విక స్వాగతం నాలుగు గంటలకు 'రంగం' తదితర కార్యక్రమాలుఉంటాయి.

సాయంత్రం ఆరు గంటలకు జరిగే బహిరంగ సభకు తెలంగాణా ప్రజాశాక అభివృద్ధి సంహాధ్యక్షుడు శ్రీ సి. జగన్నాథరావు అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ముఖ్య అతిథిగా విచ్చేస్తారు. లోక్‌సభ సభ్యుడు శ్రీ ఎస్. బి. గిరి సభను ప్రారంభిస్తారు. విధాన పరిషత్తు సభ్యుడు శ్రీ టి. పాంచజన్యం పద్యకృతులు మాట్లాడతారు.

అతర్వాత దేవి ఘటాలను రథంపై ఊరేగిస్తారు.

ఈ నెల 31వ తేదీన సాయంత్రం 4 గంటలకు శ్రీ గుడిదేవుని శర్వలింగం గౌడ్ పేదలకు అన్నదానం చేస్తారు.

పూల్‌బాగ్‌లో ఊరపోచమ్మబోనాలు

దం దాయనగుట్ట పూల్‌బాగ్‌లో ఈ నెల 14వ తేదీ ఆదివారంనాడు ఉదయం నుండి సాయంత్రందాకా ఊర పోచమ్మ బోనాలు జరుగుతాయి.

ఈ ఉత్సవాల నిర్వాహక సంఘానికి శ్రీయుతులు బి. వెంకటస్వామి అధ్యక్షుడు, ఎ. బాలయ్య ఉపాధ్యక్షుడు, బి. యాదయ్య ప్రధాన కార్యదర్శి

ధారియా విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

వలయసజనకాంగ్రెస్ ప్రధాన పాత్రనిర్వహించవలసిఉన్నదనీ శ్రీ ధారియా చెప్పారు.

"పోరాటమనేది విధ్వంసానికి కాదు ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజమనే పతాకంక్రింద అచంచలమైన దేశభక్తితో యువజనకాంగ్రెస్ పునర్నిర్మాణసాధనకైనిర్మాణాత్మకమైన వెలుపలి నాయకత్వంవహించవలసిఉన్నది సాంఘిక న్యాయంతో అంతరాయమెరుగని ఉత్పత్తి సత్వరాభివృద్ధి సాధన, ప్రతిపౌరునికీ సమానావకాశాలకు హామీలభించే సంపన్నమైన నూతన సామాజికవ్యవస్థ దేశపునర్నిర్మాణమే ఈ మహాయాత్రలో ఆదర్శాలుకావాలి"అని ఆయన ఉద్బోధించారు.

ఆ సమావేశాలను ప్రారంభించవలసిఉన్న జకాన్ వేరేపని వత్తిడివల్ల రాలేకపోయారు రెపు ముగింపు సమావేశానికి రాగలరని భావిస్తున్నారు.

ఎస్. శ్యామ్‌సుందర్

పంజగుట్ట హైస్కూలు అభివృద్ధి సంఘం

హైదరాబాద్, జూలై 13

పంజాగుట్టలోని ప్రభుత్వోన్నతపాఠశాల విద్యార్థి సంరక్షకుల సమావేశం ఇటీవల ఇక్కడ జరిగినది.

ఈ క్రిందివారితో పాఠశాల అభివృద్ధి సంఘాన్ని ఏర్పాటుచేశారు.

శ్రీయుతులు ఎస్ శ్యామసుందర్ అధ్యక్షుడు ఎస్. నాగేశ్వరరావు (ఉపాధ్యక్షులు) వై. గోవింద్ (సంయుక్త కార్యదర్శి) కె నారాయణరెడ్డి (కోశాధికారి) విజయకుమార్, కె. వెంకటేశ్వర్లు, ఎం. వెంకటస్వామి, బి యాదయ్య, (కార్యనిర్వాహకమండలి సభ్యులు)

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దీనికి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు దరఖాస్తులు పంపుకొనే గడువు

హైదరాబాద్, జూలై 13

ఉస్మానియా యూనివర్సిటీలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు(ఎం.ఏ,ఎం.ఎస్.సి ఎం కామ్, బి.జె. బి.ఎల్.ఎస్.సి,ఎం బి.ఏ ఇత్యాది) ఎంట్రెన్స్ పరీక్షలకై దరఖాస్తులు పంపుకొనే గడువును ఈ నెల 31 వరకు పొడగించారు.

పై పరీక్షలకు ప్రశ్న పత్రాలు ఇంగ్లీషులోనే ఉన్నప్పటికీ విద్యార్థులు తాము ఇచ్చిన వరలో ఏ భాషలో కోర్సులు చదివి పరీక్షలో ఉత్తీర్ణులయినారో ఆ భాషలోనే ఈ పరీక్షలురాయవచ్చునని అధికారులు తెలియజేశారు.

రవ్వన్ భాషలో జూనియర్, సీనియర్ డిప్లోమా కోర్సులలో చేరవలచుకున్న వారు ఈ నెల 20 లోగా దరఖాస్తులు పంపుకోవాలనికూడా అధికారులు ప్రకటించారు.

ఆత్మహత్యాభిలాష తుదకు జైల్లో సాఫల్యం

కోయంబతూరు, జూలై 13 (పి టి ఐ)

ఆత్మహత్యా యత్నం నేరమైనా ఆరేసుమి నిర్బంధంలో ఉన్న వ్యక్తి నిన్న ఇక్కడి సెంట్రల్ జైలులో నిన్న రాత్రి తన అభిమతం తీర్చుకొన్నాడు.

తన దుస్తులనే రాచుగా చేసుకొని జైలు గదిలో అతడు ఉరి పోసుకొని చనిపోయాడు.

ఈ సంవత్సరంలోనే కేంద్ర విశ్వవిద్యాలయ స్థాపనకు చర్యలు

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

హైదరాబాద్ జూలై 13 (పి.టి.ఐ)

వర్తమాన సంవత్సరంలోనే అదనంగా విద్యాసౌకర్యాలు సమకూర్చడానికి పిలుగా హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయ స్థాపనకు వెంటనే చర్యలు గైకొనాలని రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

నిన్న మొన్నటిక్కడ జరిగిన కార్యవర్గ సమావేశాలలో ఆమోదించిన తీర్మానంలో పెరుగుగా విజ్ఞప్తి చేసారు.

పదోతరగతిలో ప్రవేశాన్ని నియమాలను నిర్దేశిస్తూ ఈనెల 8వ తేదీన జారీయైన రాష్ట్రపతి ఉత్తర్వువల్ల తమ విద్యావకాశాలు దెబ్బతింటాయని తెలంగాణా విద్యార్థులు అనుమానపడుతున్నారు. కాబట్టి ఈపరిస్థితిని జాగ్రత్తగా ఎదుర్కోవాలని ఈ తీర్మానంద్వారా ప్రభుత్వాన్ని హెచ్చరించారు

తెలంగాణాలోని కొన్ని ప్రభుత్వోద్యోగుల సంఘాలు, రాష్ట్రంలోని ఉభయ పాలాల అభివృద్ధి నిరోధకశక్తులు, వేర్పాటువాదశక్తులు ఈ ఉత్తర్వుపట్ల నిరసన తెలుపడమేగాక వేర్పాటుకావాలని తిరిగి నినాదాలు చేస్తున్నాయని ఈ తీర్మానంలో అన్నారు.

విద్యార్థులభయ సందేహాలను వేర్పాటువాద విచ్ఛిన్నకర అభివృద్ధి నిరోధక శక్తులు తమస్వార్థానికి వినియోగించుకోజూస్తున్నాయనీ ఈఅవకాశం తమకుకూడా వినియోగపడుతుందనుకుంటే కాంగ్రెస్‌లోని అసంతృప్తి వర్గంకూడా ముందుకు రూపుతుందని గత అనుభవం బాటి తెలుస్తుందని ఈతీర్మానంలో అన్నారు.

జంటనగరాలలోనూ తెలంగాణాలోనూ విద్యాభోధనా సౌకర్యాలను గణనీయంగా పెంచాలనీ ఇందుకోసం నిధులు కేటాయించడంలో ప్రభుత్వం వెనుకాడరాదనీ ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేసారు.

"సంఘంపట్ల సరైన దృక్పథం అవసరం"

జర్నలిజం విద్యార్థులకు గుజ్రాల్ ఉద్బోధ

కలకత్తా జూలై 13, (పి టి.ఐ)

జర్నలిజం విద్యార్థులు కేవలం తమ వృత్తిలో నైపుణ్యం సంపాదించడం మాత్రమేగాక సంఘంలో వస్తున్న మార్పులకు అనుగుణమైన ఆదర్శాలపట్ల విశ్వాసం తాదాత్మ్యత, సమర్పణబుద్ధి అలవరచుకోవాలని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడిక్కడ అఖిలభారత జర్నలిజం విద్యార్థిరాంగ్రెస్ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

సంఘంపట్ల ఆరోగ్యకరమైన నెమగమైన దృక్పథాన్ని అలవరచుకోనటయితే పదార సాధనోపయోగాల పద్ధతులలో ప్రతిభ ప్రమాదకరం కాగలదని ఆయన అన్నారు.

అసలు జర్నలిజం విద్యార్థులకి జీవనలో సాంఘిక దృక్పథానికి సర్వోపరి ప్రాధాన్యమివ్వాలని ఆయన అన్నారు.

కేంద్ర ఆర్డినెన్స్‌పై కమ్యూనిస్టుపార్టీ విమర్శ

హైదరాబాద్, జూలై 13 (పి.టి.ఐ)

పెరిగే వేతనాన్ని కడుపుభత్యంలో పెరిగే మొత్తంలో సగం మొత్తాన్ని విడిగా డిపాజిట్ చేసేట్లు నిర్బంధించే కేంద్ర ఆర్డినెన్సులకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఉద్యోగవర్గం ఏకమై పోరాడాలని రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం పిలుపు ఇచ్చింది.

ధరల పెరుగుదలకు ప్రభుత్వం అవలంబించే పెటుబడిదారీ విధానాలు కారణంగా ఇప్పుడు దీనికి కార్మికవర్గాన్ని బలిచేయజూస్తున్నారని ఒక తీర్మానంలో అన్నారు.

ప్రభుత్వం తొలుత పంపిణీ విధానాన్ని తన అదుపులోకి తెచ్చుకోవాలని ఆహార ధాన్యాల టోకువ్యాపారాన్ని చేపట్టాలని, పనస్పతి, ప్రత్తి, జనపరిశ్రమలను జాతీయం చేయాలనీ అప్పుడే ధరలు అదుపులోకి వస్తాయని ఈ తీర్మానంలో అన్నారు,

బోయినపల్లి హైస్కూలు విద్యార్థి సంఘం

బోయినపల్లి, జూలై 13

బోయినపల్లి జిల్లాపరిషత్తు హైస్కూలు విద్యార్థి సంఘానికి ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

పి లక్ష్మణరావు(అధ్యక్షుడు) టి. రామకృష్ణ కార్యదర్శి) పి. నర్సింగరావు, సలీం అలిఖాన్ (సంయుక్త కార్యదర్శులు) కె. కుమారస్వామి (ఆటల కార్యదర్శి).

బోయినపల్లి హరిజనులకు ఇళ్లస్థలాలకై అభ్యర్థన

సికిందరాబాద్ జూలై 13

బోయినపల్లిలో ఉన్న ఖాళీ స్థలాలను సేకరించి హరిజనులు, ఇతర వెనుకబడిన వర్గాల వారికి ఇళ్ళ స్థలాల క్రింద కేటాయించాలని కోరుతూ నేతాజీనగర్ గుడిసె వాసుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అలీ మహమ్మద్, షెడ్యూల్డు కులాలసమాఖ్య శ్రీ రామచందర్ సికిందరాబాద్ కంటోన్మెంటు బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సి. డి. మోహన్‌కు మెమొరాండాలు సమర్పించారు.

బ్రిగేడియర్ మోహన్ అధ్యక్షతన ఇటీవల ఇక్కడ జరిగిన బోర్డు సమావేశంలో ఈ మెమొరాండాలపై చర్చ జరిగినది. ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా కొంతమంది పబులిక్ వ్యక్తులు బోయిన్‌పలిలోని ఖాళీ స్థలాలు కొనుగోలుకు యత్నిస్తున్నారని వారి యత్నాలను భగ్నం చేసి ఈ భూములను గుడిసె వాసులకు హరిజనులకు కేటాయించాలని శ్రీ జి. ఎం. అంజయ్య తదితర సభ్యులు అభ్యర్థించారు.

ఈ వ్యవహారాల గురించి దర్యాప్తు జరపడానికై ముగ్గురు సభ్యులతో ఒక కమిటిని ఏర్పాటు చేసారు. శ్రీయుతులు మూర్తి (గారిసన్ ఇంజనీయర్) బి. కాశిరెడ్డి, టి ఇ శ్రీనివాసన్ (ఎగ్జిక్యూటివ్ అధికారి) ఈ కమిటీ సభ్యులు.

యోగశాస్త్ర పరిశోధన కేంద్రసంస్థ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 13 (పి.టి.ఐ)

కేంద్ర ప్రయోగ పరిశోధనా సంస్థను 5వ పర్యాణికా కాలంలో నెలకొల్పబోతున్నారు.

యోగశాస్త్రాభివృద్ధికై ఐదవ పర్యాణికా కాలంలో 48 లక్షల రూపాయలు ఖర్చు చేయాలని సంకల్పించారు.

1974-75వసంవత్సరకాలంలో ప్రస్తుతం జరుగుతూఉన్న అరు యోగ పరిశోధనా కార్యక్రమాలకై 7 లక్షల రూపాయలు ఖర్చు చేస్తారు.

దేశీయవైద్యంహోమియోపతి పరిశోధనా కేంద్ర మండలికిచెందిన యోగశాస్త్రసలహా మండలి సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ పై విషయం తెలిపారు. "యోగం శాస్త్ర విజ్ఞానం" అనే విషయంపై ఈసంవత్సరం చర్చాగోష్ఠి జరుగుతుందని ఆయనతెలిపారు శాస్త్రవేత్తలు, యోగ విద్యానిపుణులు ఈ చర్చాగోష్ఠిలో పాల్గొంటారు.

ఈవారం గ్రహబలం

14-7-1974 నుండి 20-7-1974 వరకు

ప్రొఫెసర్ మూర్తి, ఎం.ఎ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ 1-9-1113/20, దయానందనగర్, విద్యానగర్, హైదరాబాద్-44.

గ్రహస్థితి

కేతువు, 15 వరకు శుక్రుడు వృషభంలో;
బుధ,శనులు 15 నుండిశుక్రుడు మిథునంలో;
రవి17వరకు కుజుడు కర్కాటకంలో;
17 నుండి కుజుడు సింహంలో;
రాహువు వృశ్చికంలో;
గురుడు కుంభంలో;
చంద్రుడు మేష, వృషభ, మిథున కర్కాటకాల్లో

మేషం

(అశ్విని, భరణి; కృత్తిక 1; ఏ ప్రిల్ 15-మే 14 మధ్య పుట్టిన వారికి):

గురు శుక్రవారాలలో మీరు తలపెట్టుకున్న పనులు చాలా భాగం విజయవంతం కాగల వీలున్నది మీ ప్రయత్నాలకు ఉన్నతస్థాయి గల మీ మిత్రుల సహకారం కూడా తోడు అవుతుంది. నిరుద్యోగులుగా ఉన్నవారు ఏదో ఒక ఉద్యోగంలోనో, వృత్తిలోనో స్థిరపడే అవకాశాలు ఏర్పడతాయి వ్యాపారం లాభసాటిగానే ఉంటుంది ఈ వారమంతా ఏదో రీతిగా మీ చేతికి డబ్బు అందుతూనే ఉంటుంది కాని ఖర్చులు హెచ్చుగా ఉండటంవల్ల మిగుల్పు కోడానికే మాత్రమూ వీలు కాకపోవచ్చు. ప్రయాణాలు చేసేప్పుడు మాత్రం జేబు దొంగలపట్ల అప్రమత్తంగా వ్యవహరించడం అవసరం.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి, మృగశిర 1,2 మే 15 జూన్ 14 మధ్య పుట్టినవారికి)

మీ ఆర్థిక స్థితి ఈ వారంలో ఏ కొంతయినా మెరుగు అవుతుందని చెప్పవచ్చు మీకు ఇతరుల నుండి రావలసిన డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. మంగళ వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతం కాగల్గుతాయి. ఈ విషయంలో ఉన్నతి స్థాయిగల మీ మిత్రుల సహకారం కూడా లభిస్తుంది ఉద్యోగాలలో ఉన్నవారు తమ మాటల నేర్పరి తనంతో పై అధికారులను రంజింపజేసి వారినుండి ఆశించిన ప్రయోజనాన్ని పొందగల్గుతారు కోర్టు వ్యవహారాలలో జాగ్రత్త అవసరం.

మిథునం

(మృగశిర 3, 4 ఆర్ద్ర 9, పునర్వసు 1,2,3 జూన్ 15 జూలై 14 మధ్యపుట్టిన వారికి)

వృత్తివ్యాపారాలలో అభివృద్ధికై చేసున్న ప్రయత్నాలు అనుకూల ఫలితాలనీయగలుతాయి. ఏ పని పారంభించినా మొదట్లో నిరాశజనకంగానే కనిపించినా పరిస్థితులు క్రమక్రమంగా మీకు అనుకూలమై మీ అభివృద్ధికి దారిచూపిస్తాయి. ఈవారమంతా మీ చేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని విందులు వినోదాలకై డబ్బు చాలా ఖర్చుచేయవలసి యుంటుంది మీరు మీ ఆశయసాధనకై నిర్విరామంగా కృషిచేస్తూ ఉంటారు. ఆ కారణంగా మీ ఆరోగ్యంలో లోపం ఏర్పడకుండా తగు ముందు జాగ్రతలు తీసుకొనడం అవసరం

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి, ఆశ్లేష జూలై 15 ఆగస్టు 14 మధ్య పుట్టినవారికి)

కార్యభారం పెరుగుతుంది. తలపెట్టుకున్న పనులను పూర్తిచేయాలనే కాంక్షతో మీరు మీ ఆరోగ్యాన్ని సైతం నిర్లక్ష్యం చేయడం జరగవచ్చు. తప్పక మీ చేతికి అందుతుందని మీరు ఆశించిన డబ్బు సకాలంలో లభించక కొంత యిబ్బందిని ఎదుర్కొనే సూచనలున్నాయి. అనవసర విషయాలలో జోక్యం కలుగజేసుకొనడం ద్వారా మిత్రులతో విరోధాలు తెచ్చుకుంటారు పస్తుతంలో ఏ విషయంలోనూ కొత్త పలిపాదనలు చేయడంమంచిదికాదు ఉద్యోగస్థులు తమ పై అధికారులనుండి మాటరాకుండా జాగ్రతపడడం అవసరం. కోర్టు వ్యవహారాలలో రాజీ మార్గమే సమంచితమైనది రాజకీయ నాయకులు తమ పత్యర్థులపట్ల జాగరూకతతో మెలగడం మంచిది.

సింహం

(మఘ పుబ్బ, ఉత్తర;1, ఆగస్టు 16-సెప్టెంబరు 14 మధ్య పుట్టిన వారికి;

మీ ప్రయత్నాలలో కలిగే ప్రయాసతడవ తడవకూ మీలో నిరుత్సాహాన్ని కలిగిస్తూ ఉంటుంది కాని మీరు ఆత్మవిశ్వాసంతో ముందుకు పోవడం అవసరం మీకే రీతిగానూ ఎవ్వరి నుండి సహాయం అందే అవకాశాలు కనిపించక పోయినా దైవచేతనగా మీ ప్రయత్నాలు విజయాన్ని సాధించగల్గుతాయి డబ్బు మంచి నీళ్ల ప్రాయంగా ఖర్చయి పోతూనే ఉంటుంది కాని ఏదో రీతిగా పెద్ద మొత్తాలలో డబ్బు, మీ చేతికి అందడంవల్ల మీకెటువంటి అనిపించదు. వృత్తులూ, వ్యాపారాలూ అభివృద్ధికరంగానే సాగిపోతాయి రాజకీయ నాయకులు సమాజంలో పేరు ప్రతిష్ఠలు సంపాదించుకొనగలరు.

కన్య

(ఉత్తర 2, 3, 4, హస్త, చిత్త 1, 2 సెప్టెంబరు 15 అక్టోబరు 14 మధ్య పుట్టిన వారికి)

ఎవరిపట్ల ఉదాసీనభావం తగదు మీరు నిర్లక్ష్యం చేసిన వ్యక్తులే మీకు అనేక విధాలుగా సహాయపడి మీవిజయానికి కారకులు కాగలరు మీ కుటుంబ పరిస్థితులు మీకు మనశ్శాంతిని ఉత్సాహాన్ని అందజేస్తునే ఉంటాయి. బుధ గురువారాలలో మీ చేతికి తలపనిరంపుగా అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది మీ కుటుంబ మందలి వ్యక్తులకై విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు ప్రయాణాలు మొదట్లో కొంత ప్రయాస కలిగించినా మంచిలాభాన్ని చేకూరుస్తాయి. వృత్తివ్యాపారాల్లో ముఖ్యమైన మార్పులు జరుగుతాయి.

తుల

(చిత్త 3,4, స్వాతి, విశాఖ 1,2,3 అక్టోబరు 15 నవంబరు 14 మధ్య పుట్టిన వారికి)

కొద్దికాలంగా మీ మనస్సులో ఏర్పడిన మాంద్యం తొలగిపోతుంది. మీకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టే అనుకూల పరిస్థితులు ఎదురౌతాయి. ఇంతకాలమూ నిరుద్యోగులుగా ఉన్నవారు తమకు నచ్చిన ఉద్యోగాలలోకో, వృత్తిలోనూ స్థిరపడే అవకాశాలు కనిపిస్తూ ఉంటాయి. వ్యాపారం మంచి లాభదాయకంగా ఉంటుంది ఆర్థికమైన ఇబ్బందులేవీ మీకు చికాకును కలిగించేవిగా ఉండవు. పెపెచ్చు నూతన ఆదాయ మార్గాలు ఏర్పడడం. చేతికి పెద్ద మొత్తాలలో డబ్బు అందడం మిమ్మల్ని ఆశ్చర్యచకితుల్ని చేసాయి కోర్టు వ్యవహారాలలో మాత్రం ముందు జాగ్రత్త అవసరం.

వృశ్చికం

(విశాఖ,4,అనూరాధ, జ్యేష్ఠ నవంబరు 15 డిసెంబరు 14 మధ్య పుట్టినవారికి)

సోమ మంగళ వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలూమా తమే విజయవంతం కాగలుతాయి మిగతా దినాలు మీ కంతగా అనుకూలించవు. ఏవివయంలోనూ పస్తుతంలో యితరులపై ఆధారపడి ప్రయోజనం ఉండదు ఉద్యోగస్థులుతమపై అధికారుల మెప్పును పొందడానికై నిర్విరామంగా కృషి చేయవలసి యుంటుంది వృత్తివ్యాపారాలలో ఏవో సమస్యలు ఎదురౌతూనేఉంటాయి, వాటిని పరిష్కరించడానికి ప్రయత్నించడంలో కాలం ఎక్కువగా వర్చయిపోతుంది. ఆరిక పరిస్థితి ఈ వారంలో సామాన్యమైన తృప్తిని మాత్రమే ఇస్తుంది దుబారా ఖర్చులకు దూరంగా ఉండడం అవసరం.

ధనుస్సు

(మూలపూర్వషాఢ ఉత్తరాషాఢ 1,2 నెంబరు 15 జనవరి 13 మధ్య పుట్టిన వారికి);

పతి వివయంలోనూ మీ అంచనాలు తారుమారు అవుతూంటాయి. మంచి జరుగుతుందని ఆశించిన చోట చెడు ఫలితాలు, మనకేమి లాభం లేదని నిస్సహాయ చెందిన పరిస్థితులో యితరుల సహాయంవల్ల మంచి పయోజనాలు కలుగుతుంటాయి ఈ వారమంతా మీరు మీ ఆశయసిద్ధికై నిర్విరామంగా కృషి చేసునే ఉంటారు. మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా మీ పటుదల ఫలితంగా విజయవంతమౌతాయి. కుటుంబ మందలి వ్యక్తుల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం ఆర్థిక పరిస్థితి సామాన్యమైన తృప్తిని మాత్రమే అంద జేస్తుంది. ఎవ్వరితోనూ తగాదాలు రాకుండా నిగ్రహంతో వ్యవహరించాలి.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ఠ 1,2 జనవరి 14 ఫిబ్రవరి 14 మధ్యపుట్టినవారికి)

ఖర గురువారాలు మీకు ఏశాంతయినా సత్ఫలితాలను సాధించి పెట్టగల్గుతాయని విశ్వసించవచ్చు. ఉద్యోగాలలో ఖదిలీకై చేసున్న ప్రయత్నాలు అనుకూల ఫలితాలనిస్తాయి. వృత్తుల, వ్యాపారాలలో తాత్కాలికంగా కొన్ని సమస్యలు ఎదురైనా మీరు వాటిని సమర్థవంతంగా పరిష్కరించి జయగల్గుతారు. కొన్ని సందర్భాలలో మీ బంధువర్గంతో అభిప్రాయభేదాలు వచ్చే సూచనలున్నాయి ఏ విషయంలోనూ మీరుతొందరపాటున వ్యవహరించడం మంచిది కాదు. మీ పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలు మీ మనస్సును విశేషంగా ఆకర్షిస్తాయి. ఆర్థికస్థితి మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది మీ ఆరోగ్యం విషయంలో మాత్రం తగుముందు జాగ్రతలు అవసరం

కుంభం

(ధనిష్ఠ3,4, శతభిషం,పూర్వాభాద1,2,3 ఫిబ్రవరి 15 మార్చి14 మధ్యపుట్టినవారికి)

ఉద్యోగస్థులు తమ విధి నిర్వహణలో చూపిన శ్రద్ధ పై అధికారుల మన్ననలకు పాత్రంఅవుతుంది మీతోటివారు మిమ్మల్ని చూచి ఈర్ష్యచెందే పరిస్థితులు ఏర్పడతాయి. మీ చేతికి ఈవారంలో అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. విలువైన వస్తువులను కొనుగోలు చేస్తారు. సిరాస్థి సంపాదన ప్రయత్నాలు కలిసివస్తాయి. శుక్ర శని వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు మన విజయాన్ని సాధించి పెట్టగల్గుతాయి. మీరు కొన్ని ముఖ్యవిషయాలలో ఇతరులపై తోడ్పడగల్గడం మీకు ఆనందాన్ని చేకూరుస్తుంది కోర్టు వ్యవహారాల్లో మాత్రం జాగ్రత అవసరం.

మీనం

(పూర్వాభాద 4. ఉత్తరభాద్ర రేవతిమార్చి 15 ఏ ప్రిల్ 14మధ్య పుట్టినవారికి)

ఈ వారంలో మీరు తలపెట్టుకున్న పయోజాలు ఉత్సాహజనకంగానూ,ప్రయోజనకరంగానూ ఉంటాయనడంలోసందేహం లేదు. మీ చేతికి ఏదో రీతిగా మీకు అవసరమైనంత డబ్బు అందుతూనే ఉంటుంది. సాహిత్యకళారంగాలలో మీకున్న అభిరుచి, ప్రతిభ, యితరులను మీ వైపుకు ఆకర్షిస్తుంది నూతన వ్యక్తులతో పరిచయం నూతన ఆదాయమార్గాలు ఏర్పడడానికి దోహదం చేస్తుంది. సోమ మంగళ వారాలలో మీరు తలపెటుకున్న కార్యక్రమాలు మీకు విజయాన్ని సాధించి పెడతాయి. ఈ విషయంలో ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి ఆరోగ్యం విషయంలో మాత్రం శ్రద్ధ అవసరం.

చిత్రభూమి

చిత్రాలలో రసైక్యత ఉండాలని దాసరి అభిప్రాయం

"రాధమ్మ పెళ్ళి" నిర్మాతలు, దర్శకుడు నగరానికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆ చిత్రం పంపిణీదారు శ్రీ తారకరామా ఫిలింస్‌వారు గౌరవించిన అభివారందనాదు హోటల్ అన్నపూర్ణలో పత్రికల వారితోషాగోష్ఠి సమావేశం ఏర్పరచారు.

సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ సి నారాయణరెడ్డి దర్శకుడు దాసరి నారాయణరావును నిర్మాత మావుళయ్యను, సమర్పించిన భాస్కరరావును, నిర్వహించిన గుండు సత్యనారాయణమూర్తిని, చిత్రీకరించిన కన్నప్పను పరిచయం చేశారు.

ఆ తర్వాత పత్రికా ప్రతినిధులు జి యస్ వరదాచారి, పి యస్ ఆర్ ఆంజనేయశాస్త్రి, వీ యస్. మూర్తి రచయిత రమణ, అభిమానినారాయణశర్మ చిత్రాన్ని గురించి మాట్లాడారు.

దర్శకుడు నారాయణరావు సమాధానమిస్తూ విషాదం పట్ల తనకు ప్రత్యేకమైన మక్కువ ఎదీలేదనీ సంసారంసాగారానికి. రాధమ్మపెళ్ళికి మధ్య పూర్ణ హాస్యరస చిత్రం బ్యూటోరియల్‌కాగ్య అనిదానని, మళ్ళీ ఇప్పుడు తిరుపతి అనే సంపూర్ణ హాస్యరసచిత్రానికి దర్శకత్వంవహిస్తున్నానని చెప్పారు. ప్రతిచిత్రంలో ఏదో ఒక్క రసాన్నే తీసుకోవాలన్నదే తమ అభిలాష అని అన్నారు.

నిర్మాత మావుళ్లయ్య, సమర్పించిన భాస్కరరావు చిత్ర నిర్మాణంలో ఎదుర్కొన్నసమస్యలను వివరించారు తారకరామా మేనేజర్ వెంకటరావు వందన సమర్పణ చేశారు

* * *

కన్నడ శరపంజరకు కృష్ణవేణికి లేదా

గోపీకృష్ణా మూవీస్‌వారి రంగులచిత్రం కృష్ణవేణి విడుదల సందర్భంగా కిరాయకుడు కృష్ణంరాజు దర్శకుడు విమదుసూదనరావు గురువారంనాడు నగరానికివచ్చారు. పత్రికల వారిని వెంకటేశ్వర థియేటర్‌లో సమావేశపరచి చిత్రాన్ని గురించి అభిప్రాయాలు విని, సందేహాలను తీర్చారు మాటలచిత్రమైన కన్నడ 'శరపంజరం'ను ఒక్కటోట మాత్రం మార్చి తక్కిందంతయథాతథంగా తీశామని చెప్పారు మూలంలో అమ్మాయి శీలం చెడిందా అనే విషయం సందిగ్ధంగా వదిలేశారని, దాన్ని తెలుగులో స్పష్టపరచి నాయకుని పాత్ర ఉదాత్తతను కాపాడామని దర్శకుడు మదుసూదనరావు వివరించారు.

విజయ సురేష్ పిక్చర్స్ విడుదల చేయబోతున్న "చక్రవాకం" చిత్రంలో శోభన్‌బాబు, వాణిశ్రీ

కృష్ణవేణి

గోపీకృష్ణా మూవీస్‌వారి "కృష్ణవేణి"లో మనోహరమైన రంగుల దృశ్యాలు వాణిశ్రీ అమోఘమైన నటన ప్రత్యేకతలు. కథలో కూడా కొత్తదనం ఉన్నది మనోవైకల్యం దెబ్బతిన్నఒక స్త్రీ దయనీయమైనగాథ దీనిలో ఇతివృత్తం అమె శీలం చెడినదని తెలిసినందున సంస్కారవంతుడై ఉండి కూడా భర్త ఆమెకు చాలా అవసరమైన అనురాగాన్ని ఇవ్వలేకపోతాడు. పసిబిడ్డలిద్దరూ భయంతో దూరంగా ఉంటారు. అయితే ఫార్ములా సినిమా కథ కాదు గనుక ఆమెను ఇంటోనే ఉంచి ఆ విషయం బయటకు పొక్కకుండా కాలంగడుపుతుంటాడు. కాని చదువుకున్నది, జీవితాన్ని నిండుగా అనుభవించడం తెలిసినదీ అయిన కృష్ణవేణి అంతటిలో తృప్తిపడి ఉండలేదు అనురాగంకోసం అడుగడుగునా వెతుకుతుంది. అందరిచేతా పిచ్చిదనిపించుకుంటుంది ఈ పిచ్చికాని పిచ్చి పరాకాష్ఠ నందుకుని ఇంటోవాళ్లంతా ఆమెను బలవంతంగా ఆసుపత్రికి లాక్కుపోతుండగా బిడ్డలు ఆమెపై అనురాగ వర్షం కురిపిస్తారు. అమె ఉక్కిరిబిక్కిరై వారి చిన్నారి చేతుల్లో శ్వాసవదిలేస్తుంది. ఆకథకు అదే ముగింపు

కథలోని కొత్తదనం చిత్రీకరణలో కూడా స్పష్టత మవుతుంది. నటనలోకూడా ప్రతిబింబిస్తుంది. తండ్రి (గుమ్మడి) కృష్ణవేణిని ప్రశ్నించిన దృశ్య చిత్రీకరణ విధానాన్ని ఉదాహరణగా పేర్కొనవచ్చు. వాణిశ్రీ విజృంభించి నటించినది గ్లామర్ నటనకు అడ్డు రాదని నిరూపించినది. మరోసారి మరపురాని నటన ప్రదర్శించినది.

కథానాయకుడుగా కృష్ణంరాజు హుషారును, విషాదాన్ని కూడా నిగ్రహంతో నటించాడు. గుమ్మడి తొలినగంలో కొత్త నటన చూపాడు. రాజబాబుకు విడియమిచ్చి సంభాషణలు అర్థమయేటట్లువెప్పించి కడుపుబ్బ నవ్వించగలిగాడు. రమాప్రభ, మంజూభార్గవి, నిర్మల, అంజలీదేవి, పండరీబాయి నటవర్గానికి నిండుదనాన్ని తెచ్చారు

కన్నప్ప ఛాయాగ్రహణ దర్శకత్వంలో అనేక దృశ్యాలు కళాత్మకంగా గీసిన చిత్రాలుగా కనిపించాయి విజయశాస్త్రి సంగీతం బాగుంది. బొల్లిముంత శివరామకృష్ణ సన్నివేశాలకి తగిన సంభాషణలు వ్రాసారు. వారాయణరెడ్డి, ఆరుద్ర, దాశరథి మొదలగువారు పాటలు వ్రాశారు. పాటల చిత్రీకరణకూడా బాగున్నది. వి. మదుసూదనరావు దర్శకత్వం వహించారు. తలసాని గోపీ నిర్మించిన ఈ చిత్రాన్ని కృష్ణంరాజు సమర్పించారు లక్ష్మీ ఫిలింస్‌వారు విడుదల చేశారు.

శ్రీ లక్ష్మీ ప్రొడక్షన్స్ వారి కొత్తచిత్రం

తెలుగులో లోగడ ప్రయోగాత్మక చిత్రాలు సమర్పించిన నిర్మాత ఎ. పూర్ణచంద్రరావు. శోభన్‌బాబు, శారద, నాయకా నాయికలుగా తాడేపల్లి రామారావు దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రానికి పంతులమ్మ ఇంటి సెట్లో కొన్ని ముఖ్య దృశ్యాలతో పాటు "జోపాట" కూడా చిత్రీకరించారు

ఈచిత్రానికి కథ, గొల్లపూడి మారుతి సత్యానంద్, పాటలు-ఆత్రేయ, నారాయణగడ్డి, దాశరథి వ్రాశారు. సంగీతం-టి.చలపతిరావు, ఛాయాగ్రహణం-కృష్ణప్ప, లక్ష్మీ ఫిలింస్ దీన్ని విడుదల చేస్తారు.

ఎ. వి. యం. వారి "సోము" చిత్రంలో చంద్రకళ

'రాము-సోము' వర్ణచిత్రం షూటింగ్ ప్రారంభం

యస్.పి.ఫిల్మ్స్‌వారు ఈస్ట్‌మన్‌కలరులో నిర్మిస్తున్న "రాము-సోము" చిత్రం తాలూకు షూటింగు జూలై ఆరవ తేదీన ప్రారంభమైంది పి. పుల్లయ్య క్లాప్‌కొట్టగా బి.యస్.రెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ముహూర్తపు పాటు ప్రభతోటి తీకరించారు

మద్రాసు టి. నగరంలోని అందమైన ఒక పెద్ద బంగళాలో ఈ చిత్ర నిర్మాణం సాగుతోంది.

రాముగా, సోముగా వర్తమాన హీరోలు రంగనాథ్, గిరిబాబు నటిస్తున్నారు సీదరేని ఆడదిలో ప్రశంసలు పొందిన ప్రభ హీరోయిన్, యాంటానికి కథ,స్క్రీన్‌ప్లే దర్శక బాధ్యతలు నిర్వహిస్తున్న బి. వి. ప్రసాద్ ధర్మారావు పాత్ర కూడా ధరిస్తున్నారు.

ఇంకా యీ చిత్రంలో రేలంగి కె. విజయలం, రమాప్రభ, సుకుమారి మొదలగు వారున్నారు.

నేడు ప్రొఫెసర్ రావు హిప్నాటిజం ప్రదర్శన

ప్రొఫెసర్ జె. వి రావు ఆదివారం ఉదయం 10 గంటలకు రవీంద్రభారతిలో హిప్నాటిజం ప్రదర్శన ఇస్తున్నారు "స్టీప్ స్లీప్" అని ఆయన బుజగింపు ధోరణిలో అనగానే ఏవ్యక్తి అయినా నిద్రించినా నిద్రపోతాడు అయితే అలా నిద్రపోయిన వ్యక్తికి హిప్నాటిస్టు చెప్పేది వినబడుతూనే ఉంటుంది. ఆయన ఏం చెబితే అది చేస్తారు ఆశ్చర్యకరంగా ఉంటుంది కాని సాధారణంగా మనిషి చేయ లేని పనులు కూడా చేస్తాడు మోయలేని భారం మోస్తాడు ఎంత గొప్పవైనా తరిసాడు ఇవన్నీ కూడా ఎలా సాధ్యం అంటే సజెషన్ ద్వారా అని హిప్నాటిస్టులు చెబుతారు ఈ సజెషన్ ద్వారా హిస్టీరియా ఇత్యాదిమానసిక రోగాలను నయంకూడా చేస్తున్నారు. రావు సోమవారంనాడు రాత్రి రవీంద్రభారతిలో 8.30 గంటలకుమరో ప్రదర్శనమిచ్చి బుధవారం నాడు నిజామాబాదులో ప్రదర్శన ఇవ్వడానికి వెళతారు.

రాధమ్మ పెళ్ళి

తెలుగులో దర్శకుని చిత్రాలనదగినవి ఎప్పుడో కాని రావడం లేదు. అలా చాలా అరుదుగా వస్తున్న చిత్రాలలో శ్రీ లక్ష్మీ నరసింహా పొడక్షన్స్‌వారి "రాధమ్మ పెళ్ళి" ఒకటి. ఈ చిత్రంలో అమూలాగం దర్శకుని పట్టు కనిపిస్తుంది "అదది కోరుకునే వాళ్ళు రెండే రెండు – చల్లని సహకారం, దర్శకుని సహకారం" అని ఇతివృత్త గేయంలో నార్నె సూర్యారెడ్డి చేత చెప్పించారు. ఆ రెండూ ఆదర్శాలకు దక్కకుండా చేసున్న వాళ్లు కూడా ఆదర్శాన్నని చెప్పడం దర్శకుడు దాసరి నారాయణరావు ఉద్దేశ్యం. అది గుండెలను పిండే విధంగా చెప్పారు. అందుకు కారణం ఆయనకు బాగా ఉపకరించినది ఒహూలా అందుకేనేమో కారద చేత దీనిలో మూడుపాత్రలు వేయించారు. అందులో ఒకటి అ ప్రధానమైనదైనా కారద, రాధ అనే రెండు పాత్రలను కారద గొప్పగా నటించినది. రెండు పాత్రలను చిత్రీకరించడంలో ఛాయా గహణ దర్శకుడు కన్నప్ప సాయంతో నారాయణరావు మరో వత్యేకతను సాధించారు సాధారణంగా మన చూచే ద్విపాత్రాభినయాలలో ఒకే సిటుపో, నిలో నిర్వహించే పాత్రలు చాలా అరుదుగా కలసుంటాయి వీలనంత వరకు ఒక ఫ్రేములోకి రాదుండా దాటవేసుంటాయి కాని ఈ చిత్రంలో నారాయణరావు అనివార్యం కాని సన్నివేశాలలో కూడా రెండు పాత్రలను ఒకే ఫ్రేములో పెట్టడమే గాకుండా ఒక పాత్రతేత మరో పాత్రకు తలదువ్వించడం వంటివి దేనూ సన్నివేశాలను చిత్రీకరించారు. మరి ఎక్కడా అతుకు కనిపించదు సొంతికి నెపుణ్యాన్ని అలా సద్వినియోగం చేసుకున్నారు

దీనిలో రాజబాబు, రమాప్రభల హాస్య కథ ఒకటి ఉన్నది. దాన్ని మూలకథలో జోడించడానికి జరిగిన ప్రయత్నం పూర్తిగా ఫలించకున్నా దుఃఖరసంవల్ల కలిగే భారాన్ని తగ్గించడానికి ఇదికొంత తోడ్పడింది రాజబాబుకు రమాప్రభకు ఇద్దరికీ నరిపోటాడు చివరకు వారి పిల్లకు కూడా నత్తి సంక్రమిస్తుంది రాజబాబు పిల్లలుగలు జనానికి అర్థమయ్యేటట్టు చేయడం ఈ నత్తి యొక్క ప్రయోజనం అంటేకాక వీరిద్దరూ నటపాటు కూడా ఒకటి వారిచేతనే పాడించి చేర్చారు అదొక కొత్తదనాన్ని తెచ్చింది.

ఇది రంగులచిత్రంకాదు. కాని తెల్లపాంతపు సహజ సౌందర్యాన్ని సంతరించుకున్న చిత్రం. ఇందులో పాటలన్నీ నారాయణరెడ్డి వ్రాశారు. చిత్ర వాతావరణానికి తగినట్టుగా వ్రాశారు. రమేష్‌నాయుడు మధురమైన బాణీలు కూర్చారు. ఇతివృత్త గేయం విశేషాదరణ పొందుతుంది. నాయుడు స్వయంగా "అయ్యింది రాధమ్మ పెళ్ళి" అనే నేపథ్యగీతం పాడారు

కృష్ణ ఈ చిత్రంలో రాధను పెళ్ళాడిన మూర్తి పాత్ర ధరించాడు. నిర్మల రాధను అవక్షేపాలుపెట్టిన దుర్గమ్మగా దుష్టపాత్ర నటించడంలో కూడా సమర్థురాలననిపించుకున్నది సత్యనారాయణది మరోసారి దయనీయమైన పాత్ర.

దాసరి నారాయణరావు మాటలు ప్రకారం కథ మాటలు. స్క్రీన్‌ప్లే వాసుకుని దర్శకత్వ బాధ్యత కూడా చేపట్టారు సంభాషణలలో ఉపమానాలు మరీ ఎక్కువగా వాడారు. పతి వాక్యాన్ని ఓ నిర్వచనం కింద మార్చారు సినిమాలో శబ్దానికి అంత ప్రాధాన్యం అనవసరం. అయితే దృశ్య ప్రాధాన్యాన్ని కూడా కాపాడారు. రాధ తనకూతురుకు పాలివ్వబోయి అటకాయింపబడిన దృశ్యమే నిదర్శనం బిడ్డ నోటికందని చనుబాలు పొంగి ప్రవహించిన దృశ్యాన్ని ఈ రోజులలో ఏదర్శకుడు చిత్రీకరించడు ఏ నటి నటించదు రోకటిపోటు వంటి దృశ్యాలున్నా జనాన్ని ఆకర్షించే చిత్రం "రాధమ్మ పెళ్ళి" సీతారామాపిక్చర్స్ పతాకాన శ్రీ తారకరామావారు దీన్ని ఈ ప్రాంతంలో విడుదల చేశారు

ఎం. బి. బి. ఎస్ మరియు బి. ఇ. ఎంట్రెన్స్

(గత సంవత్సరము ఫలితాలు ఉస్మానియా 51 మరియు కాకతీయ 27)

* బాలికలకు విడి తరగతులు
* "కాకతీయ"కు ప్రత్యేక తరగతులు
* తెలుగు మీడియం తరగతులు
* ఆంధ్రా ఎంట్రెన్సుకు తరగతులు

రావూస్ ట్యుటోరియల్స్
బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు
ఫోను: 61577

(Khan & Sons)

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 1956లో చట్టం ననుసరించి స్థాపింపబడినది) హైదరాబాదు డివిజనల్ కార్యాలయము శ్రీ హిందూపురం వెంకటరమణాచార్ శ్రీకాంతన్, 1-10-154, ఆశోక్‌నగర్, హైదరాబాదు-20. వారి టివింపె మాలే వ్యవబడిన జీవిత బీమా పథకాలు నం.37995841మరియు నం.37997550 పోయినవని తెలియ వచ్చినది ఈ తేదీ నుండి ఒక నెలలోగా ఆక్షేపణలేమీ మాకు తెరపియితలదూ పాలసీపత్రాలు పాలసీపత్రబడును.

సం/-కె. వి. వై. శాస్త్రి
డివిజనల్ మేనేజర్

పదేళ్ళు: హైదరాబాదు
తేది 13.7.74

ఆర్-5451

ఆహ్వానము

శ్రీ మహంకాళి మాతేశ్వరి 66వ వార్షికోత్సవము
లాలీదర్వాజా, హైదరాబాదు (పాత పట్టణము)

14 జులై 1974, ఆదివారం ఉదయం 6 గంటల నుండి నాయంత్రం 6 గంటల వరకు దేవీ పంచామృత మరియు బోనముల అర్పించబడును

15 జులై 1974, సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు - కుంకుమార్చన. లలిత సహస్రనామార్చన. సాయంత్రం 6.30 గంటలకు బహిరంగ సభ

గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు

ముఖ్య అతిథిగా విచ్చేయగలరు దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీ రాజాబోగి సూర్యనారాయణ రాజు గారు సభకు అధ్యక్షత వహించెదరు. ఆరోగ్య శాఖామాత్యులు శ్రీ రాజమల్లు గౌడు, శ్రీ యస్.జి గిరి(మాజీ ఎం.పి), శ్రీ టి పాండురంగం(మాజీ ఎం.పి) కార్పొరేటర్ ఎం.పి) తదితరులు ఈ సభలో ఉపన్యసించెదరు

తదుపరి ఊరేగింపు బయలువేరును
కావున తాము ఈ కార్యక్రమాలకు విచ్చేయ వార్థన.

కె. లక్ష్మీకాంత్ ఫర్మ్ అధ్యక్షులు
కె. పుష్పకళ ఫర్మ్ కార్యదర్శి

సవరణ

1974 జూలై 6, 7 తేదీలలో ఆంధ్రభూమి దిన పత్రికలో ప్రచురింపబడిన భారత తంతి తపాలా శాఖ వారి 'కావలెను' పకటనలో టైమ్ స్కేల్ క్లర్కులు పోస్టల్) అనే శీర్షిక దిగువ వరుస నెం. 20 ను

" వరుస నెం.		రిజర్వు కానివి	షెడ్యూలు కులాలు	షెడ్యూలు జాతులు	ఎక్స్‌సర్వీస్ మెన్ "
20.	హైదరాబాదు	1	—	—	—

గానూ, 'గమనిక' శీర్షిక దిగువ 2వ పేరాలో వున్న "(1) తల్లి పేరు"కు బదులుగా "(1) పూర్తి పేరు" గాను సవరించి చదువకొనవలసినదిగా కోరుచున్నాము.

ప్రకటన

ప్రారంభంలో 1.8.74వ తేదీ నుండి 31.8.74వ తేదీ వరకు ఒకనెల గడువుకు జైగూడా గొరెలు మరియు మేకల వధశాల మరియు న్యూబోయిగూడా గొరెలు మరియు పశువధ శాలనుండి స్లాటర్ ఫీజును వసూలుచేసే హక్కుకై 22-7-1074వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకు సీలువేయబడిన టెండరు మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్, ఎం.సి.హెచ్, దారుషఫా వారికే కోరబడుచున్నవి. అవసరమని భావించేయెడల ఈ గడువు ప్రతివెలాగాని లేదా దానిలో కొంతభాగం గడువుకు పొడిగింపబడవచ్చును.

టెండర్ఫారంలు, పతి బిడ్డిన తెదురుగా తెల్పిన దరావతుపైకంకు రెజిస్టరలను అతర్చి పంపాలి. దరావతు పైకం డిపాజిట్‌ను దారుషఫాలోగల మున్సిపల్ టిజరీలో చెల్లించాలి మరియు టెండరు ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్, ఎం. సి. హెచ్. వారికి రు 2/-లను చెల్లించి పొందవచ్చును.

టెండరు అదేరోజున సా: 4.00 గంటల తదుపరి టెండరరు లేదా వారి అధికృత ప్రతినిధుల సమక్షంలో మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్‌చే తెరువబడును

ఇతర వివరాలకు మరియు సంబంధించిన ఇతర సమాచారాన్ని పొందుటకు చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ ఎంసిహెచ్ దారుషఫా వారిని సంప్రదించవచ్చును.

	దరావతు పైకం డిపాజిట్
జైగూడ గొర్రె మరియు మేకల వ

35సం. అనుభవం
నపుంసకత్వము, ముసలి బిడుకులు, మొదలగు వాటికు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
రేటు కూపన్ అనుపత్రి
గౌరిగూడ సిటీ బస్ డిపో ఎదురుగ, రామకృష్ణపురం రోడ్, హైదరాబాద్-12 ఆ.
ఆఫీస్: 42870 ఇంటి ఫోన్: 39548

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధవైద్యము
సాస్ప్రయోగం, అంగస్తంభనిన్నదగ్గుట, అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టం, నపుంసకత్వం, హెర్నియా, కుష్ఠు, బొల్లి, చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడా నమ్మకముగా అపరేషన్ లేకుండా నయం చేయబడును
శ్రీబాలాజీవైద్యశాల డాక్టర్ వరద
టి. బి. రోడ్ ఫోన్ 551 తెనాలి
బ్రాంచి: 9వ.శివాజీస్ట్రీట్ మద్రాస్-17
(Suvarna)

సౌత్ సెంట్రల్ రైల్వే
ప్రకటన
నెం. 2/74-75
యు.టి.పి/గూడ్స్/పార్సిలు కార్యాలయంలో గల ఎవ్వరూ క్లియరు చెయ్యని, ఎవరికీ చెందని వస్తువులు/పార్సిళ్ళు/నష్టపడిన వస్తువులు, సికింద్రాబాద్ అనకాపల్లి గూడ్స్/పార్సిలు కార్యాలయం నోటీసు బోర్డులో ప్రకటింపబడిన జాబితా ప్రకారం భారత రైల్వేల చట్టం సెక్షన్ 55 మరియు 56 ప్రకారం 27-7-1974వ తేదీ శనివారం ఉదయం 10.00 గంటలకు భారత రాష్ట్రపతి తరపున బహిరంగ వేలంలో అమ్మబడును. వేలంనకు ప్రోంపబడిన వస్తువుల సర్దిన వివరము, క్యాలిటీ, లేదా క్వాంటిటీల గూర్చి అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. మరియు వేలంనుండి ఏ వస్తువునైనా ఉపసంహరించుకొనుటకు హక్కుగలదు. వేలంన కుద్దేశింపబడిన వస్తువులను 26-7-74వ తేదీ శుక్రవారం నుండి ఉదయం 11.00 గంటలు మరియు 1.00 గంట మధ్య మరియు 2.00 నుండి 5.00 గంటల మధ్య తనిఖీ చేసుకోవచ్చును.
డీన్ కమర్షియల్ సూపరింటెండెంట్
(క్లియరులు)
సికింద్రాబాద్.
PUB: 132/74-75

భారత తంతి తపాలా శాఖ
ఆంధ్రా సర్కిల్
కావలెను
130 టెక్నీషియన్లు
(షెడ్యూలు కులాలకు 15, షెడ్యూలు జాతులకు 8, ఎక్స్సర్వీస్ మెన్ లకు 13 రిజర్వు చేయబడినవి)
మార్కును బట్టి జీతాలు ఉంటాయి.
జీతపు స్కేలు :— 260-8-300-ఇబి-8-340-10-360-12-420-ఇబి-12-480
వయస్సు:- 1.7.1974 తేదీ నాటికి 18 మరియు 24 సంవత్సరాల మధ్య వయస్సు వుండాలి. ఉన్నత వయోపరిమితి (i) షెడ్యూలు కులాలు/జాతుల వివయంలో 5 సంవత్సరాలు మరియు (ii) ఎక్స్సర్వీస్మెన్ తూర్పు పాకిస్తాన్ నుండి వలస వచ్చిన వారు, బర్మా, సింహళం, నుండి తిప్పి పంపబడిన వారు, గోవా, డామన్ మరియు దయ్యూ వివాసులు, కెన్యా, ఉగాండా, రిపబ్లిక్ ఆఫ్ టాంజానియా నుండి వలస వచ్చిన కొన్ని వర్గాల వివయంలో అమలులోగల నిబంధనల ప్రకారం వడుగుస్తు సడలింపబడును. గమనిక.— పై తెల్పిన ఉన్నత వయోపరిమితి డిప్లొమాహోల్డర్ వివయంలో 5 సంవత్సరాలు సడలింపబడును.
కనీస విద్యాయోగ్యతలు:- దిగువ తల్పిన యోగ్యతా క్రమాన్ని బట్టి (i) కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన ఏ సాంకేతిక సంస్థ నుండైనా ఎలక్ట్రికల్/మెకానికల్/రేడియో/టెలికమ్యూనికేషన్ లేదా ఎలక్ట్రానిక్స్ లో డిప్లొమా మరియు రాష్ట్ర సాంకేతిక విద్యాబోర్డువే ఇవ్వబడిన డిప్లొమాలు (లేదా) (ii) కేంద్ర ప్రభుత్వముచే గుర్తింపబడిన ఏ పారిశ్రామిక శిక్షణా సంస్థ నుండైనా మెకానికల్/ఎలక్ట్రికల్/రేడియో టెక్నీషియన్ నిపుణతలో అప్రెంటిస్ సర్టిఫికేట్లు మరియు ఒకేషనల్ టేడులకు నేషనల్ కౌన్సిల్ వర్ ట్రైనింగ్చే ఇవ్వబడిన సర్టిఫికేట్లు (లేదా) (iii) కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన పారిశ్రామిక శిక్షణాసంస్థ నుండైనా ఎలక్ట్రీషియన్/ఇన్స్ట్రుమెంట్ మెకానిక్/రేడియో మెకానిక్లలో నేషనల్ ట్రేడు సర్టిఫికేటు మరియు ఒకేషనల్ టేడులలో శిక్షణకు నేషనల్ కౌన్సిలచే ఇవ్వబడిన సర్టిఫికేట్లు (లేదా) వికిక్స్ మరియు లెక్కల సబ్జక్టులతో మెట్రిక్యులేషన్/హైస్కూలు/హయ్యర్ సెకండరీ లేదా సమానమగు పరీక్ష.
సర్వీసు నిబంధనలు:- ఆంధ్రా పాంతపు టెరిటోరియల్ జూరిస్డిక్షన్లో పని చేయాల్సి వుంటుంది కాని భారత దేశంలో ఎక్కడికైనా ట్రాన్స్ఫర్ చేయబడవచ్చును అవసరమైనచో అభ్యర్థులు పి అండ్ టి (టెరిటోరియల్ ఆర్మీ) సిగ్నల్ యూనిట్లలో టెరిటోరియల్ ఆర్మీ చట్టం 1948 మరియు సదరు నిబంధనల దిగుల పేర్కొన్న గడువులు పని చేయాల్సి వుంటుంది.
గమనిక:- అభ్యర్థి ఆంధ్రప్రదేశ్లో గల ఏ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజిలోనైనా రిజిస్టరై వుండాలి.
దరఖాస్తు ఫారాలను పోస్టుమాస్టర్ జనరల్ (సర్కిల్ అండ్ ఇన్ చార్జ్), హైదరాబాద్ నుండి పనిచేయు రోజులలో రు 1/- (షెడ్యూలు కులాలు/షెడ్యూలు జాతులు జూలై 25 పైసలు) వాపసు ఇవ్వబడవు ఏ పోస్టు కార్యాలయంలోనైనా తెలిపి సదరు కొటేషన్ రసీదును (ఎస్.బి.87 ఫారంలో) ఫారాలకొరకు పంపే వారి అభ్యర్థనతో జతపరచి పంపాలి. పోస్టుద్వారా ఫారాలనుకొనే వారు రిక్విజిషన్తోబాటుగా స్వంతపు అడ్రస్సుతో కూడిన 22.5 × 10 సెం మీ సైజు కవరును పంపి పొందవచ్చును పూర్తిచేసిన దరఖాస్తులను పోస్టుమాస్టర్ జనరల్, హైదరాబాద్-500001కు 6-8-1974వ తేదీలోగా చేరునట్లు పంపాలి. కవరుపై పెద్ద అక్షరాలలో 'టెక్నీషియన్ ఉద్యోగానికు దరఖాస్తు' అని పేర్కొనాలి.
(R & E. 4/3/74)

కాశ్మీర్ వివాదంపై రౌండ్‌టేబుల్ సభ

అవామీ కార్యాచరణ సమితి కొత్త నినాదం: పాకిస్తాన్‌కు ప్రాతినిధ్యం ఉండాలని వాదన

(శ్రీనగర్, జూలై 13 పి.టి.ఐ)

కాశ్మీర్ భవిష్యత్తు విషయంలో ప్రజల అభిమతం తెలుసుకోవడానికి ప్లెబిసైట్ జరగకుండా చేసే ఏ యత్నాన్ని అయినా పతిఘటించాలని పాకిస్తాన్ అనుకూల అవామీ కార్యాచరణ సమితి వార్షిక మహాసభ నిన్న ఇక్కడ తీర్మానించింది.

సమితి అధ్యక్షుడు మీర్వాయిజ్ మౌలానా ఫరూక్ మహాసభ బహిరంగ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అంతకుముందు ఆయనను ఊరేగింపుగా నగర వీధుల నుండి సభాస్థలానికి తీసుకు పోయారు

27 సంవత్సరాలుగా నలుగుతున్న ఈ సమస్య పరిష్కారానికి భారత, పాకిస్తానులు జమ్ముకాశ్మీర్లోని వివిధ వర్గాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేయాలని కూడా ఈ మహాసభ కోరింది

ఇటీవల జరిగిన ప్లెబిసైట్ ఫ్రంట్ మహాసభ తీర్మానాలు, చర్చల సరళిని అన్యాయ దేశంగా పసావిసూ, ప్లెబిసైట్ విషయంలో ఫ్రంట్ తనవైఖరిని మార్చుకోవడంపట్ల అవామీకార్యాచరణ సమితివారా రాన్ని వ్యక్తం చేసింది.

ఇంతకాలంగా ప్లెబిసైట్ అనేక్షణం కోసం ఇక్కడ్లకు గురియయిన ఫ్రంట్ ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గం గురించి యోచించడానికి అంగీకరించడంపట్ల సమితి విస్మయం ప్రకటించింది

ప్లెబిసైట్ నినాదాన్ని ఈ దశలో విడనాడడంవల్ల లాభించేదెవరికి అని తీర్మానంపై ప్రసంగిసూ మీర్వాయిజ్ ప్రశ్నించారు. పాకిస్తాన్ విచ్ఛిన్నమైపోయింది ఈసమస్య అనిశ్చితంగా ఉండిపోయిందనే వాదన తప్పిదం కాగలదని ఆయన అన్నారు

కాశ్మీర్ వివాదమనబడే దానితో ప్రమేయం కల పక్షాలలో ఒకటిగా పాకిస్తాన్ కొనసాగుతూనే ఉంటుందని. అందుచేత, కాశ్మీర్ సమస్యను షేక్ అబ్దుల్లా ఒక్కరే నిర్ణయించగలరనే ఫ్రంట్ నూతననినాదం "ప్రజాస్వామ్యానికి తీవ్రవమానం" అని ఆయన అన్నారు.

తమ పక్షాన్ని వర్గంవారు వైఖరిని తీరుచుగా మారుస్తున్నారని, భారత దేశంలో కాశ్మీర్ విలీనం తిరుగులేనిది ఒకప్పుడు అది ప్రజామోద ముదకు లోబడి ఉంటుందంటూ మరొకప్పుడు మాట్లాడి, 1953 నాటి పతిపత్తి పునరుద్ధరణ షరతుపై విలీనం జాయమని ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు

ఈ వివాదంతో ప్రమేయంకలపార్టీలలో పాకిస్తాన్ ఒకటి అని ఒప్పుకున్నవారు ఇప్పుడు పాకిస్తాన్కు ప్రమేయమే లేదని బెబుతున్నారని ఆయన వివరించారు

తమ పార్టీ, రాష్ట్రానికి చెందిన యువజనులు, రాజీకోసం "కేవలం ఇద్దరు వ్యక్తులు" చేస్తున్న యత్నాలను సాగనీయబోరని ఆయన అన్నారు అట్టి యత్నాలేవీ మాకు సమ్మతం కాలేవు అని ఆయన అన్నారు

"ఇద్దరు వ్యక్తులు" అన్నప్పుడు ఆయన షేక్ అబ్దుల్లాను, మీర్జాఅఫ్జల్ బేగ్‌ను ఉద్దేశించారనేది సుస్పష్టం.

మార్చుకొన్న వైఖరిని పునరాలోచించుకోవలసిందిగా వారరువురికి ఆయన విజ్ఞప్తి చేశారు.

అబ్దుల్లా అనుకూల వర్గం ఊరేగింపు

అవామీ కార్యాచరణ సమితి ఊరేగింపు ఒకవైపున జరుగుతుండే, పెద్ద సంఖ్యలో విద్యార్థులు మరోఊరేగింపు లేవదీసి, అబ్దుల్లాకు అనుకూలంగాను, మీర్వాయిజ్ ఫరూక్‌కు వ్యతిరేకంగాను వారు నినాదాలు చేశారు సమితి సభకు భంగం కాకుండా పోలీసులు వారిని అటకాయించారు.

చౌకదుకాణాల్లో బియ్యం ధర అధికమని విమర్శ

(ఆంధ్రభూమి పతినిధి)

హైదరాబాద్, జూలై 18

చౌక దుకాణాల ద్వారా సరఫరాచేసే బియ్యం ధర వెంటనే తగ్గించాలని విధాన పరిషత్ సభ్యుడు శ్రీ కె ఎల్. మహేంద్ర నేడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు

ప్రభుత్వంవారు బియ్యం సేకరించి చేదగ కంటె ఎక్కువ ధరకు చేసేధర 28 రూపాయలు ఎక్కువగా ఉన్నదని క్వింటాలికు తొమ్మిది రూపాయల చొప్పున ప్రభుత్వం విధిస్తున్న అధిక సర్చార్జి మూలాననే ధర ఇంతగా ఎక్కువయిన సరఫరా చేసే వారి వద్ద నుండి కొనాలు, వ్యత్యాసాలా పేరిట ప్రభుత్వం మినహాయించుకునే మొత్తాన్ని వాడకందారులయిన ప్రజలకు ఇవ్వడానికి బదులు ప్రభుత్వఖజానాలో జమకట్టుకుంటున్నారని శ్రీ కె ఎల్. మహేంద్ర ఒక ప్రకటనలో వివరించారు

పన్నులను తలదన్నిన ఈ సర్చార్జిని ప్రభుత్వం ఉపసంహరించినా ధర క్వింటాలుకు 12రూపాయలు తగ్గిపోతుందని శ్రీ మహేంద్ర అన్నారు.

దొడ్డు బియ్యం 105 రూపాయలు క్వింటాలు చొప్పున జరిగుచేసి ఇప్పుడు 140రూపాయల చొప్పున వి క్రయించినంత తేడా ఎందుకు పెటినదో ప్రభుత్వం ఇంత వరకు వివరించలేదని శ్రీ మహేంద్ర అన్నారు.

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher K. R. Nandagopal I.M.E.E. Editor: Gora Sastry.

అగర్వాల్ ఈవెనింగ్ కాలేజి ఆఫ్ సైన్సు అండ్ కామర్స్
పర్వతగట్టి, హైదరాబాదు-500002
(అగర్వాల్ శిక్షా సమితిచే నడుపబడుచున్నది)
బి.ఎస్ సి. మరియు బి కామ్ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభింపబడినవి
బి.కామ్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్కు వయస్సు మరియు ఎంప్లాయ్మెంట్ నిబంధనలు మరియు బి.ఎస్సీకి వయో నిబంధనలలో సడలింపు గలదు.
అడ్మిషన్ ఫారాలను కాలేజి కార్యాలయము నుండి 1-7-74వ తేదీ నుండి పని చేయు రోజులలో సాయంత్రం 5 నుండి రాత్రి 8 గంటలమధ్య పొందవచ్చును.
అడ్మిషన్ ఫారాలు రిజిస్ట్రేషన్కు ఆఖరు తేదీ 30-7-1974
టి. వంశీర్సింగ్ బి. కిషన్ లాల్
ప్రిన్సిపాల్ హానరరీ సెక్రటరీ

టెండరు ప్రకటన
ఆంధ్రప్రదేశ్లోనూ మరియు వెలుపల నున్నటి వివిధ కేంద్రాలు, ప్లాస్టిక్రీలు మరియు పోర్టుల నుండి అహార ధాన్యాలు, చక్కెర మరియు ఎరువుల వగైరాలు రవాణా చేయుటకు 30-7-1974వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలలోగా దిగువ సంతకం చేసిన వారిచే సీలువేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి
టెండరు ఫారం షెడ్యూలు మరియు ఇతర ఒప్పంద నిబంధనలనునిజామాబాద్ మిర్చి కాంపౌండ్లో గల సొసైటీ కార్యాలయం నుండి పని చేయు రోజులలో కార్యాలయపు వేళల్లో రు 10.00 (పది రూపాయలు మాత్రమే) రొక్కంగా లేదా మనియార్డరు ద్వారా చెల్లించి స్వయంగాగాని లేదా పోస్టుద్వారా పొందవచ్చును.
బి. కిషన్సింగ్
ప్రెస్టన్
ది నిజామాబాద్ డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటిలిమిటెడ్; నిజామాబాద్

పాకిస్తాన్ పైకుట్రజరుగుతున్నట్టు ప్రధాని భుట్టో ఆరోపణ

న్యూఢిల్లీ, జూలై 13 (పి.టి.ఐ)

"పాకిస్తాన్కు వ్యతిరేకంగా కుట్రజరుగుతున్నట్టు" పాకిస్తాన్ ప్రధాని భుట్టో నిన్న ప్రకటించారు షేక్ అబ్దుల్లా, మీర్జా అఫ్జల్ బేగ్ ప్రకటనలు సియాల్‌కోట సరిహద్దులో భారత సైన్యాల "సమీకరణ" మొదలైన విషయాలన్నిటిని ప్రస్తావిసూ భుట్టో పెవిధంగా అన్నట్టు పాక్ రేడియో ప్రకటించింది.

సరిహద్దు పఠాన్ మండలంలోని మెంగోరావద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ, ఈ సమస్యను రాజకీయంగా పరిష్కరించగలమనీ, "ఏ విధమైన కుట్రజరిగినా పాకిస్తాన్ ఎట్టి హానికలుగబోదు"అని భుట్టో అన్నారు.

పాకిస్తాన్లో చెలరేగిన సంక్షోభాలన్నిటికి విదేశీ "కుట్రలే కారణం" అని ఆయన అన్నారు

ఆఫ్ఘనిస్తాన్లో సర్దార్ మహమద్ దావూద్ "నియంతృత్వం" గురించి ఆయన విమర్శించారు

నేషనల్ అవామీ పార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్‌వలీఖాన్ "ద్వంద ప్రమాణాలను" పాటిస్తున్నట్టు ఆయన ఆరోపించారు

ఈ నెల 17న అఫ్ఘన్ రిపబ్లిక్ అవతరణ ప్రథమ వార్షికోత్సవానికి వలీఖాన్, తదితర నాయకులు వెళ్ళవచ్చునని కూడా భుట్టో అన్నారు

పాకిస్తాన్కు వ్యతిరేకంగా జరుగుతున్నదన్న "కుట్ర" గురించి భుట్టో సుదీర్ఘంగా వర్ణించారు

"కుట్ర" కమంగురించి ఆయన యీలా చెప్పారు మే 18నతేదీన భారతదేశం అణుశక్తి సాధనం పేలుడు పరీక్ష నిర్వహించింది మే 22, 29న అహమదీయ మత వర్గంవారి కేంద్ర స్థానమైన రబ్వాలో కల్లోలాలు జరిగినవి ఖాన్ అబ్దుల్ వలీఖాన్ నాలుగేడు నెలలు విదేశాలలో, అందులో మూడు వారాలు అఫ్ఘనిస్తాన్లో గడిపారు. ఆ సందర్భంలో ఆయన సర్దార్ మహమద్ దావూద్‌ను నాలుగు పర్యాయాలు కలుసుకున్నారు దావూద్ పాక్తియా వెళ్ళకముందు రెండు సమావేశాలు, తరిగివచ్చిన తరువాత మరిరెండు సమావేశాలు జరిగాయి

ఏ దేశంతోనూ యుద్ధం చేయాలని పాకిస్తాన్ కోరడంలేదనీ, అయితే సరిహద్దు రక్షణకు సర్వసన్నద్ధంగా ఉన్నదనీ అని భుట్టో అన్నట్టుకూడా పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది

మొజాంబిక్‌లో పెద్ద పట్టణం గెరిల్లాల వశం

లోరెంకోమార్క్వెస్(మొజాంబిక్), జూలై 18 (యు పి ఐ)

మొజాంబిక్ ఉత్తర ప్రాంతంలో పెద్ద పట్టణమైన మౌరువాలా నుండి పోర్చుగీస్ సైనికులను, శ్వేతజాతి నివాసులను తరిమివేసి స్వాతంత్ర్యోద్యమ బలాలు స్వాధీనపరుచుకొని తమ పతాకాన్ని ఆవిష్కరించాయి.

ఈ పట్టణంకోసం మూడు రోజుల పోరాటం జరిగింది ఇంత పెద్ద పట్టణం గెరిల్లాలవశం కావడానికిదే ప్రథమం.

బోధ్ సమితి అధ్వర్యాన వన మహోత్సవం

బోధ్, జూలై 18

బోధ్ పంచాయతీ సమితివారు ఇటీవల ఇక్కడ వనమహోత్సవం జరిపారు ఈ సందర్భంగా సమితి ఆవరణలో మామిడి తదితర మొక్కలను, పూల మొక్కలను నాటారు

బోధ్ సర్పంచు, వైద్యాధికారి, సమితికి చెందిన వివిధ శాఖల విస్తరణాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

బంగ్లాదేశ్‌లో కలరా వ్యాధి సోకి 60మంది మృతి

ఢాకా, జూలై 18 (పి టి ఐ)

బంగ్లాదేశ్‌లోని నౌఖాలీజిల్లాలో కలరా వ్యాధివల్ల గత వారంలో 60మంది మరణించారనీ అధికారి ప్రకటన పేర్కొంటున్నది.

భారీ వర్షాలు వరదలవల్ల కలరా వ్యాధి వ్యాపించిందని అధికారులు పేర్కొన్నారు.

లాల్‌దర్వాజలో కవి సమ్మేళనం

హైదరాబాద్, జూలై 18

లాల్‌దర్వాజలోని మహాకాళీ దేవాలయం 66వ వార్షికోత్సవం సందర్భంగా గత రాత్రి ఆలయ ప్రాంగణంలో కవి సమ్మేళనం జరిగినది. "అభినవ కళాసాహితి" పాతనగరం యువరచయితల సంయుక్త ఆధ్వర్యాన జరిగిన ఈ కవి సమ్మేళనానికి డాక్టర్ ముకురాల రామ్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు రావి ఆనందబాబు, టి వెంకటస్వామి, కన్నోజు లక్ష్మీకాంతం బండారు గౌతంబాబు, ఎం. ఎ సత్యనారాయణ, టి ప్రేమ్‌కుమార్, సి సుదర్శనాచార్య, ఆర్. వి. రామారావు, ఎస్ వి సత్యనారాయణ, డి. వీరేశం, టి జి. శేష్‌కుమార్, జి.వి. జగదీశ్వరస్వామి, కె సురేశ్‌కుమార్ వెంకటరమణశాస్త్రి కవి సమ్మేళనంలో పాల్గొన్నారు

శ్రీ కె. ప్రకాశ్ వందన సమర్పణ చేసారు.

అణుశక్తి సాధనం ప్రేలుడుకు గత ఫిబవరిలో విఫలయత్నం

భారతదేశంపై అమెరికన్ సెనేటర్ విచిత్రమైన ఆరోపణ

న్యూయార్క్, జూలై 18 (పి టి ఐ)

గత మే 18వ తేదీ నాటి అణుశక్తి సాధనం పేలుడు పరీక్షకన్నా ముందుగా గత ఫిబవరిలోనే అది పేలుడు పరీక్ష నిర్వహించుకు భారతదేశం చేసిన యత్నం విఫలమైనదు అమెరికన్ సెనేట్ డెమొక్రటిక్ పార్టీ సభ్యుడు హెచ్ జాక్సన్ చేసిన ప్రకటన కేవలం నిరాధారమైనదని వాషింగన్‌లోని భారత వర్గాలవారు పేర్కొంటున్నారు

భారతదేశం ప్రప్రథమంగా అణుశక్తి పేలుడు పరీక్షను గత మే 18 నాడు జరిపినదని, వెనువెంటనే ఆ విషయం ప్రకటించినదనీ వారు పేర్కొంటున్నారు.

సెనేటర్ జాక్సన్ పెకింగ్ పర్యటన నుండి ఇటీవలే తిరిగి వచ్చారు

అణుశక్తి పరిశోధనకు అవసరమైన పదార్థాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని విదేశాలకు అందజేయడంపై సెనేట్ అరక్షణ వ్యవహారాల ఉపసంఘం సమావేశంలో నిన్న అమెరికా అణుశక్తిసంస్థ ప్రధానాధికారి జాన్ఎల్ వెన్‌ను ఆయన నిన్న ప్రశ్నించారు. గత ఫిబవరిలో అణుశక్తి పేలుడు పరీక్షకు భారతదేశం విఫలయత్నం గురించి అమెరికా ప్రభుత్వానికి తెలుసునని అయినా కూడా అణ్వస్త్ర వ్యాపిని అరికట్టడంలో విఫలమైనదని సెనేటరు జాక్సన్ ఆరోపించారు ఈ సమాచారాన్ని రహస్యంగా ఉంచడమే కాక, ఆ పిమ్మట కూడా భారత దేశానికి అణుశక్తి పదార్థాలను ప్రసారాన్ని ప్రభుత్వం కొనసాగించిందని కూడా ఆయన ఆరోపించారు.

సెనేటర్ పేర్కొంటున్న ఫిబవరి పరీక్ష గురించి తనకేమీ తెలియదని ఎరల్ వెస్ అన్నారు. "తెలియకపోతే తెలుసుకొని ఉండవలసింది"అని సెనేటర్ జాక్సన్ అన్నారు.

భారతదేశానికి అణుశక్తిపదార్థాల సరఫరా పాక్షికంగా కొనసాగినట్టు ఎరల్ వైస్ తెలపగా "అది బయాసకరం" అని సెనేటర్ అన్నారు

పెకింగ్ ప్రభుత్వ ఆహ్వానంపై చైనా సందర్శించి వచ్చిన సెనేటర్ జాక్సన్ రష్యా వ్యతిరేకిగా పేరుపడారు సర్వసత్తాక విదేశాంగ విధానాలను కూడా తీవ్రంగా విమర్శిస్తారు 1976 అమెరికా అధ్యక్ష విధివికి ఎన్నికలలో డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిత్వానికై ఆశన ఆశిస్తున్నారు అయితే యత్నాలు ఫలించే అవకాశాలు దానవూ లేనట్టే అని పార్టీ వర్గాలవారు పేర్కొన్నారు.

శ్రీమతి పూరన్ అబ్బాన్‌కు స్వర్ణ పతకం

హైదరాబాదు, జూలై 18

హైదరాబాద్‌లోని "మిరకిల్ బ్యూటీ పార్లర్" వ్యవస్థాపకురాలైన శ్రీమతి పూరన్ అబ్బాన్ ఇండియా ఇంటర్నేషనల్ బ్యూటీ ప్రదర్శన అవార్డు గెలచు కున్నదు ప్రైజు అమెకు స్వర్ణపతకం బహూకరించారు బెంగుళూరులోని ఉషోక్ హోటల్‌లో గత నెల 30 తేదీన ఏర్పాటైన సమావేశంలో శ్రీమతి అబ్బాన్‌కు స్వర్ణపతకాన్ని బహూకరించారు

బెంగుళూరులో ఏర్పాటైన పదమూడవ ఐటిఎఫ్ ఎ అవార్డుల ప్రదాన సమావేశంలో మరి పలువురు పారిశ్రామిక వేత్తలకుకూడా స్వర్ణపతకాలు బహూకరించారు పారిశ్రామిక, వాణిజ్య రంగాలలో తమ పతిభాపాటవాల ద్వారా దేశ ప్రజలకు, విదేశాలలోని ప్రజలకు ప్రశంసనీయమైన సేవ చేసినందుకు గుర్తింపుగా "ఆత్మరక్షణ-జాతీయ సద్వర్తన అకాడమీ" తరపున స్వర్ణపతకాలను బహూకరించారు. అకాడమీ వ్యవస్థాపకుడు, "జేసీస్ ఫేర్" మేగజైన్ ఎడిటర్ అయిన శ్రీ బి డి సేఠ్, ఈ అవార్డును ఏర్పాటు చేశారు

స్వర్ణపతకం గమనించదగిన పారిశ్రామిక వేత్తలలో ఏకైక మహిళగా శ్రీమతి అబ్బాన్ అందరి ప్రశంసలు నందుకున్నారు పురుషుల కార్యరంగంలో స్త్రీలు కూడా పోటీచేసి, విజయం సాధించకలరని శ్రీమతి అబ్బాన్ రుజువు చేశారని ముఖ్యఅతిథిగా హాజరైన పారిశ్రామికవేత్త, అఖిల భారత పారిశ్రామిక, వాణిజ్యమండలి సభ్యుడు శ్రీ సేఠ్ బి.డి. సింఘానియా అభినందించారు

శ్రీమతి అబ్బాన్ 1967లో స్థాపించిన "మిరకిల్ బ్యూటీ పార్లర్" హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలోని స్త్రీలకు సౌందర్య పోషణ విషయాలలో విశేష ప్రసిద్ధంవంటిది సరసమైనవేటు, అధునాతన సాధనాలతో కల "మిరకిల్ బ్యూటీపార్లర్" యజమానురాలికి అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన అవార్డు లభించడంహర్షదాయకం

సిల్క్ వస్త్రాలమిల్లుల మూసివేత

బొంబాయి, జూలై 18 పి.టి.ఐ

పట్టుదారం ఉత్పత్తిదారుల "దోపిడి" పట్ల నిరసనగా ఇక్కడి సిల్క్ ఆర్ట్ సిల్క్ మిల్లులను యజమానులు నిన్న మూసివేశారు ఈ మిల్లుల పనివారు కూడా తమ యజమానులను బలపరుస్తున్నారు

ఆగ్ మార్క్

రుచికరమైన భోజనాలకు
లంగర్ బ్రాండ్
మసాలాలు వాడండి
ట్రేడ్ మార్క్
గేరంటెడ్
అనంజీ దేవరాజ్ & కో
సికింద్రాబాద్
లంగర్ బ్రాండ్ మసాలాలు అన్ని దుకాణంలలో లభిస్తుంది
హైదరాబాద్ ఫోన్ కరెంట్ ఫోన్ 41213
(IZRA)

లఘుపరిశ్రమల సాంకేతికాంశాలపై ఈనెల15నుండి సదస్సు

హైదరాబాద్, జూలై 12 (పి టిఐ)

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి అవకాశాలపై చర్చించడానికి హైదరాబాద్‌లోని లఘుపరిశ్రమల సేవాసంస్థ ఈ నెల 15 నుండి 19 వరకు ఒక సదస్సును ఏర్పాటు చేసింది.

ఈ సాంకేతిక సదస్సు పర్యావరణాలను లఘు పరిశ్రమలను ఏర్పాటు చేయదలచిన వారికి అందజేస్తారు

సదస్సుకు లఘు పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ జూలై 15న ప్రారంభోత్సవం గావిస్తారు పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ ఎస్ ఆర్. రామమూర్తి అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘం మెదక్ శాఖ కార్యవర్గం

మెదక్, జూలై 18

రాష్ట్రోపాధ్యాయ సంఘం మెదక్ శాఖ సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడ జరిగినది. శ్రీ శ్రీహరి అధ్యక్షత వహించారు శ్రీయుతులు టి కృష్ణమూర్తి, కె శంకర్, వి. లక్ష్మయ్య తదితరులు ప్రసంగించారు.

ఆ తర్వాత జరిగిన ఎన్నికలలో ఈ కిందివారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

శ్రీయుతులు పి దత్తాత్రేయరావు (అధ్యక్షుడు) పి లక్ష్మయ్య, ఎల్. రాజేశ్వర్ రావు (ఉపాధ్యక్షులు) బి. రామచందర్ (కార్యదర్శి) కె శంకర్, ఎం రాములు (సంయుక్త కార్యదర్శులు) టి కృష్ణమూర్తి (ఆర్థిక కార్యదర్శి) కె. లక్ష్మయ్య (ఆర్థిక సంఘ సభ్యుడు.)

గ్లోవులు (రబ్బరు)
ఇండస్ట్రియల్ మరియు వ్యాపారస్తులకు (ఆసిడ్/ఆల్కలి ప్రూఫ్)
ఫ్రాడో మీడియం కెమికల్
అన్ని రకములైన థర్మామీటర్లు
కూడా తక్కువ ధరలకు
దేశాయ్ సర్జికల్ అండ్ మెడికల్ ఏజన్సీస్
సాగర్ టాకీస్ హైదరాబాదు-1

అరోగ్య, అనారోగ్య పరిస్థితులలో
లోధ్ర
మహిళలు ఆధారపడుతారు.
ఆరోగ్య శుభాభాగ్యములకు
70 సంవత్సరములు బాగా ప్రసిద్ధికాబడినది.
కేసరి కుటీరం
(ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజెంట్: వీరారాము అపరేల్ స్టోర్స్ (ఏజన్సీస్)
బెంగుళూరు

FOR FLOORINGS
KOHINOOR TILES
ARE BEST IN MOSAIC & TERRAZO
opp. ZAMARRUD MAHAL
abid road, hyderabad
ph. 37775, tsc. 45800

HAB DAB
హాబ్ డబ్
(ఆలిండియా రిజిస్టరు నెం. 409)
పిలల దగు, కడుపు నొప్పి, మలబద్ధకము, రొమ్మునొప్పి మరియు అనేక రోగములకు 41 సం॥ నుండి హైదరాబాదు దక్కనులో 16 శాఖలలో వారుకలో నున్నది. ఈమందు పతి మెడికల్ షాపులో మరియు అన్ని బోట్లదారులకును దర 0-4ర పైసలు
హాబ్ డబ్ కం.
దేశీ దవాఖానా, అబ్బుల్ అయూం వీధి, మోజంజాహి మార్కెట్, హైదరాబాద్-1
ఆం. ప. ఫోన్ నెం. 41984
(IZRA)

స్టాకిస్టులు కావలెను
ప్రపంచ ప్రఖ్యాతి చెందిన మా శక్తివంతమగు పంటల క్రిమి సంహారక రసాయనములు.
బాంబే కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి వారిచే తయారు చేయబడిన పైరెత్రమ్ ఇ సి మరియు పెరోథస్ పిపరేవన్లకు ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలుమరియు గుంటూరు జిలాలు మినహా ప్రతిజిల్లాలోనూ స్టాకిస్టుల కావలెను.
ఈ రంగంలో గల అనుభవం కలిగి అధిక సోమతగల పార్టీలుమాత్రమే 17-7-1974వ తేదీలోగా దరఖాస్తు చేయవలెను.
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు
అలంకార్ అండ్ కంపెనీ
7-1